జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు అలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 159 | హైదరాబాద్, ఏప్రిల్ 01 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## తెలంగాణలో ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు



హైదరాబాద్ : తెలంగాణలోని అన్ని పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులను తెలంగాణ పాఠశాల విద్యా శాఖ ప్రకటించింది. అలాగే ఇదివరకే ప్రకటించిన పరీక్షల షెడ్యూల్‌ను విద్యా శాఖ మార్చింది. ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 22 వరకు ఒకటో క్లాస్ నుంచి తొమ్మిదో క్లాస్‌లకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఏప్రిల్ 23న ఫలితాల విడుదల, పేరెంట్స్ మీటింగ్, లాస్ట్ వర్కింగ్ డే ఉంటుంది. ఆ తర్వాత ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ఉంటాయి. ఇదివరకు ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 16 వరకు ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఫైనల్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసినా.. తాజాగా కొత్త షెడ్యూల్ ప్రకారమే పరీక్షలను నిర్వహిస్తామని విద్యాశాఖ స్పష్టం చేసింది.

# ఇవేనా.. అచ్చే దిన్ !

## పెట్రో ధరల పెంపుపై ఏమంటారు.. ప్రధాని మోడీపై కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు..



హైదరాబాద్, : కేంద్ర ప్రభుత్వ పాలనపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా పలు ట్వీట్లతో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతిష్ఠాత్మక మిషన్ భగీరథ పథకంలో కేంద్రం భాగస్వామ్యం ఎంతుందో ప్రధాని మోడీ తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. అసలు ఈ పథకంలో కేంద్రం పాత్ర సున్నా అని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రజలకు ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేటీఆర్ పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా 2019 నుంచి రాష్ట్రంలో 38 లక్షలకుపైగా ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించినట్లు ప్రధాని మోడీ ఇటీవల పత్రికలకు ఇచ్చిన ప్రకటనపై మంత్రి స్పందించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. పెట్రో ధరలపై యూపీఏను విమర్శించిన విషయం మర్చిపోయారా గుజరాత్ రాష్ట్రంలో పరిశ్రమలకు పవర్ హాలీడే ప్రకటించడాన్ని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎంతో మంది గొప్ప వ్యక్తులు ఉన్న గుజరాత్‌లో పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వడం దేనికి నిదర్శనం పేర్కొన్నారు. ఇది డబుల్ ఇంజనా ట్రబుల్ ఇంజనా అని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలు గత పది రోజులుగా పెరుగుతుండడంపైనా కేంద్రంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. థాంక్యూ మోడీజీ ఫర్ అచ్చే దిన్' అని ట్వీట్ చేశారు. 2012లో పెట్రో ధరలు పెరగడం కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వం విఫలమైందనడానికి నిదర్శనమంటూ అప్పట్లో మోడీ చేసిన ట్వీట్‌ను కేటీఆర్ ప్రస్తావించారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం వచ్చాక ధరలు పెంచలేదంటూ మోడీ చేసిన మరో ట్వీట్‌ను కూడా అక్కడ జత చేశారు. మోడీతో పాటు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ యూపీఏ ప్రభుత్వంపై చేసిన విమర్శలను వారికే గుర్తు చేస్తూ కేటీఆర్ ట్వీట్లు చేశారు.



## 3న ఇమ్రాన్ విశ్వాస పరీక్ష

ఇస్లామాబాద్: పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ ఏప్రిల్ 3కు వాయిదా పడింది. అవిశ్వాస తీర్మానంపై నేడు చర్చ సందర్భంగా తీవ్ర గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను వచ్చేనెల 3కు వాయిదా వేశారు. అదే రోజు ఇమ్రాన్ విశ్వాస పరీక్ష ఎదుర్కొంటారు. 342 మంది సభ్యులున్న పాక్ నేషనల్ అసెంబ్లీలో ఇమ్రాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ పీటీఐకి 155 మంది సభ్యులున్నారు. పీఎంఎల్ క్యూ సహా ఇతరుల మద్దతుతో ఆయనకు మద్దతిస్తున్న వారి సంఖ్య 164కు చేరింది. వాస్తవానికి మ్యాజిక్ నెంబర్ 172. ప్రతిపక్ష పీఎంఎల్ఎన్‌కు 84, పీపీపీ 56, ఎంఎంఏకు 15 మంది, ఇతరులు 22 మంది ఉన్నారు. వీరందరి బలం 177. మ్యాజిక్ నెంబర్‌ను మించి ప్రతిపక్షాల వద్ద బలముంది. ఇమ్రాన్ చివరి బంతి వరకూ ఆడతారని ఆయన పార్టీ సభ్యుడు ఫవాద్ చౌదరి చెబుతున్నారు. ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రతిపక్ష నేత నవాజ్ నివాసంలో కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మీడియాకూ పాత్ర ఉందని ఆయన ఆరోపణలు చేశారు.

# ఎంజీఎం సూపరింటెండెంట్ పై వేటు



వరంగల్: ఎంజీఎం ఘటనపై సర్కార్ యాక్షన్ తీసుకుంది. పేషెంట్ పై ఎలుకల దాడి ఘటనకు బాధ్యుడిని చేస్తూ.. సూపరింటెండెంట్‌ను బదిలీ చేయడంతో పాటు ఇద్దరు డాక్టర్లను సస్పెండ్ చేసింది. శ్రీనివాస్ అనే పేషెంట్‌ను ఎలుకలు కరవడంతో గాయాలు అయ్యాయి. రోగం నయమవుతుందని హాస్పిటల్లో చేరిస్తే.. ఎలుకల దాడికి ప్రాణాలుపోయే పరిస్థితి వచ్చిందని ఆయన బంధువులు వాపోయారు. విచారణకు ఆదేశించిన ప్రభుత్వం బాధ్యులపై వేటు వేసింది.వరంగల్ ఎంజీఎం ఐసీయూలో ఉన్న శ్రీనివాస్ అనే పేషెంట్ కాలు, చేతులను ఎలుకలు కొరికేయడంతో గాయాలు అయ్యాయి. నాలుగు రోజుల క్రితం భీమారానికి చెందిన శ్రీనివాస్ ఊపిరితిత్తులు, కిడ్నీ సంబంధిత సమస్యతో హాస్పిటల్‌లో జాయిన్ అయ్యాడు. హాస్పిటల్‌లో చేరిన మొదటి రోజే శ్రీనివాస్‌ను ఎలుకలు కరిచాయని, విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని కుటుంబ సభ్యులు తెలిపారు. నేడు మరోసారి ఎలుకలు శ్రీనివాస్‌ను తీవ్రంగా గాయపరిచాయన్నారు. బాధితుడు శ్రీనివాస్‌కు డాక్టర్లు ట్రీట్మెంట్ అందిస్తున్నారు. వరంగల్ ఎంజీఎం ఘటనపై హెల్త్ మినిస్టర్ హరీష్ రావు విచారణకు ఆదేశించారు. నివేదిక ఆధారంగా ఎంజీఎం సూపరింటెండెంట్ శ్రీనివాసరావును సర్కార్ బదిలీ చేసింది. అతని స్థానంలో గతంలో సూపరింటెండెంట్‌గా ఉన్నచంద్రశేఖర్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు.

## యాదాద్రి కొండపైకి కేవలం ఆర్టీసీ బస్సులకే అనుమతి



యాదాద్రి భువనగిరి : యాదాద్రి కొండపైకి ఇకపై కేవలం ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతించనున్నారు. ఈ మేరకు ఆలయ ఈవో గీతారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 1 నుంచి కొండ పైకి ప్రైవేటు వాహనాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. దేవస్థానం ఏర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సుల్లోనే భక్తులను కొండపైకి తరలిస్తామని ఈవో వెల్లడించారు. కొండపైకి వెళ్లేందుకు కిందకు వచ్చేందుకు భక్తులు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. యాదాద్రి ఆలయంలో త్వరలోనే అన్ని రకాల సేవలు ప్రారంభించనున్నట్లు ఈవో ప్రకటించారు. స్వామి వారి నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, శాశ్వత కల్యాణం, శాశ్వత బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమంతో పాటు మొక్కు జోడు సేవలు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.

## డ్రగ్స్‌కు యువకుడి బలి..

### ఓవర్ డోస్ డ్రగ్స్‌తో ప్రాణాలు కోల్పోయిన బీటెక్ విద్యార్థి



హైదరాబాద్, : హైదరాబాద్‌లో డ్రగ్స్‌కు యువకుడు బలయ్యాడు. నగరానికి చెందిన బీటెక్ విద్యార్థి ఒకరు ఇటీవల గోవాకు వెళ్లి డ్రగ్స్ తీసుకున్నాడు. ఈ క్రమంలో వారం రోజులకే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. విషయం తెలిసి ఆసుపత్రిలో చేర్పించగా సదరు విద్యార్థి ఎనిమిది రోజులు చికిత్స పొంది ప్రాణాలు కోల్పోయాడు. దీంతో హైదరాబాద్‌లో డ్రగ్స్ కారణంగా మరణించిన తొలి కేసుగా నిలిచింది. అందుతున్న సమాచారం మేరకు బీటెక్ విద్యార్థితో పాటు గోవాకు మరో ఎనిమిది మంది వెళ్లినట్లు తెలిసింది. ఇందులో నలుగురు విద్యార్థులు, ఐదుగురు డీజేలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ తొమ్మిది మంది కూడా డ్రగ్స్ తీసుకోవడంతో వీరందరినీ అధికారులు ఆసుపత్రిలో చేర్పించారు.బీటెక్ విద్యార్థి రోజుకు మూడు సార్లు ఓవర్ డోస్ డ్రగ్స్ తీసుకోవడంతో అతని పరిస్థితి సీరియస్ అయిందని అధికారులు చెబుతున్నారు. డ్రగ్స్ తీసుకున్న మొత్తం తొమ్మిది మందికి గత ఎనిమిది రోజులుగా చికిత్స అందిస్తున్నారు. మిగతా ఎనిమిది మంది పరిస్థితి నిలకడగానే ఉన్నా నల్లకుంట ప్రాంతానికి చెందిన విద్యార్థి మాత్రం మృతి చెందాడు. గోవా నుంచి డ్రగ్స్ తెచ్చి చహదరాబాద్‌లో అమ్ముతున్న యువకులను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఈ తొమ్మిది మంది బాగోతం వెలుగు చూసింది. నిందితుడు ప్రేమ్‌తో పాటు మృతి చెందిన యువకుడు కూడా డ్రగ్స్ తీసుకుని అమ్మేవాడని పోలీసులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నగర పోలీసులు ప్రత్యేకంగా నార్కోటిక్ వింగ్‌ను ఏర్పాటు చేసి (మిగతా 2లో..)

## విమానాశ్రయంలో బంగారం పట్టివేత




శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం పట్టుకున్నారు. ఎయిర్ ఇండియా ఏఐ952 విమానంలో ఓ ప్రయాణికుడు దుబాయ్ నుంచి గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేయగా అతడి బ్యాగులో 699.5 గ్రాముల ఆరు గోల్డ్ బిస్కెట్లు లభ్యమయ్యాయి. వాటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు రూ. 37.30 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.




## సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధి నుంచి ..

# 36 జిల్లాలకు మినహాయింపు



న్యూఢిల్లీ : సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధి నుంచి ఈశాన్య రాష్ట్రాల్లోని 36 జిల్లాలను మినహాయిస్తూ కేంద్ర ప్రభుత్వం గురువారం సంచలన నిర్ణయం తీసుకుంది. అస్సాంలోని 23 జిల్లాలు, మరో జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, మణిపూర్‌లోని 6 జిల్లాలు, నాగాలాండ్‌లోని 7 జిల్లాలకు ఈ మినహాయింపు లభించింది. 1958 సెప్టెంబరు 11 నుంచి అమల్లోకి వచ్చింది. ఘర్షణలు జరిగే ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడటం కోసం ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం అవసరమని భావించిన చర్యలను సాయుధ దళాలు అమలు చేయడానికి ఈ చట్టం అనుమతి ఇస్తుంది. తీవ్రవాదుల శిక్షణ స్థావరాలను ధ్వంసం చేయడం, వ్యక్తుల మరణానికి దారి తీసే విధంగానైనా చర్యలు చేపట్టడం, వారంట్ లేకుండా వ్యక్తులను అరెస్టు చేయడం వంటివాటికి అవకాశం కల్పిస్తుంది. ఈ చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్ చాలా కాలం నుంచి ఉంది. గత ఏడాది డిసెంబరు 4న నాగాలాండ్‌లోని మోన్ జిల్లా, ఓటింగ్ గ్రామస్థులను ఉగ్రవాదులుగా భావించి, వారిపై సాయుధ దళాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు సామాన్యులు ప్రాణాలు కోల్పోయారు. ఆగ్రహోదగ్రులైన గ్రామస్థులు సాయుధ దళాల వాహనాలను తగులబెట్టి, ధ్వంసం చేశారు. ప్రతిస్పందించిన భద్రతా దళాలు మరోసారి కాల్పులు జరపడంతో మరొక ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ చట్టాన్ని రద్దు (మిగతా 2లో..)

# సామాజిక సేవాతత్పరుడు డాక్టర్ కుసుమ..



డాక్టర్ లయన్ కుసుమ భోగరాజు సామాజిక సేవారంగంలో రెండు తెలుగు రాష్ట్రాలలోపరిచయం అక్కర్లేని పేరు. మానవీయ కోణంలో నిస్సహాయ మహిళలకు, నిరుపేదల కోసం వీరు చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. గ్రామీణ నేపథ్యం నుండీ వచ్చినా నగర జీవితంలోని ఒడిదుడుకులను కష్ట నష్టాలను గమనించిన వీరు " ఉన్నంతలో తన వంతు సహాయం అందించాలన్న" కన్నతల్లి మాటను తూ.చ తప్పకుండా పాటిస్తున్నారు. సామాజిక రంగంలోనే కాదు సాంస్కృతిక రంగంలోనూ తన వంతు కృషి చేస్తూ వున్నారు. ఆదర్శ ఫౌండేషన్, కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ లను స్థాపించి ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ వంటివి అందించడమే కాకుండా, వారికి ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయిస్తున్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఇతోధికంగా వితరణ చేయడం భోగరాజుకు సహజంగా అబ్బిన విద్య. కోవిడ్ 19 నేపథ్యంలో ఎంతటి వారు కూడా భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇల్లు కదలకుండా జాగ్రత్తలు తీసుకున్న మన భోగరాజు గారు. పని లేక ఆదాయ మార్గం లేక వస్తులున్న పేద ప్రజలకు నిత్యావసరాలను అందించారు. కోవిడ్ పట్ల అవగాహన లేని నిరాశ్రయులకు శానిటైజర్స్ పంపిణీ చేసి మాస్క్ వాడటం ఎలానో తెలియజేసారు. ఎప్పుడూ బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రగతికి తన వంతు కృషి చేయడంలో భోగరాజు గారి పాత్ర కొనియాడతగినది. బహుజన వర్గాల గొంతుగా ఆవిర్భవించిన మాస్టర్ కీ టీవీ డైరెక్టరుగా, లయన్స్ క్లబ్ లోను కీలక భూమిక పోషిస్తున్నారు. సమాజం పట్ల బాధ్యత ప్రక్కవారికి సహాయం చేయాలనే ఆలోచన పేదలకు తనవంతు చేయూత అందించాలనే ఆశయం వున్నవారే సంఘసేవ పట్ల ఆసక్తితో వుంటారు అటువంటి ఆలోచనే ఆశయంగా మార్చుకొని 2012 లో ఆదర్శ ఫౌండేషన్ గా రూపుదిద్దుకొంది. పద్దెనిమిదేళ్ల వయస్సులో బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చిన ఒక సాధారణమైన వ్యక్తి స్వయంకృషితో ఒక్కో మెట్టే అధిరోహిస్తూ నేడు ఎన్నో సహాయ కార్యక్రమాలు చేసే స్థాయికి యెదిగి ఆదర్శ ఫౌండేషన్ యేర్పాటు చేసారు కుసుమ భోగరాజు తన మాతృమూర్తి కుసుమ కమల రత్నం ఎక్జిక్యూటివ్ మెంబరుగా ఈ ఫౌండేషన్ ను వేదికగా చేసుకొని తన సేవా కార్యక్రమాలను ఒక్కొక్కటిగా విస్తరించారు.అసలు 1996 లోనే పూర్ అండ్ ఆర్ఫాన్స్ వాలెంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సెక్రటరీగా సేవారంగం వైపు తన తొలి అడుగులు వేశారు . తన తల్లి కమల రత్నం స్వగ్రామమైన పశ్చిమ గోదావరి జిల్లా నెగ్గిపూడి గ్రామ పంచాయితీ వేంపల్లి హేమ్లెట్ వార్డు మెంబరుగా రాజకీయ అవగాహన సేవాభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు . ఆదర్శ ఫౌండేషన్ ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించే విధంగా వైద్య శిబిరాలు యేర్పాటు చేయడం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం చేస్తున్నారు. వారి తల్లి గారు కాలం చేసిన తరువాత 2016లో అమ్మ మీదున్న ప్రేమతోనూ అమ్మ చెప్పిన మాటమీదున్న గౌరవంతోనూ మనకున్నదానిలోనే ఆపదలో వున్న వారిని ఆదుకోవాలన్న తల్లి ఆశయాన్ని పుణికిపుచ్చుకొని వారి పేరుమీదుగా కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ యేర్పాటుచేసారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రభుత్వ వసతి గృహాల్లోని పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. అనాథాశ్రమాల్లోని పిల్లలకు వృద్ధాశ్రమాల లోని వృద్ధులకు అన్నదానం చేయడం నూతన వస్త్రాలు పంచడం వారి సేవాకార్యక్రమాల్లో ఒక భాగం . అదేవిధంగా యిప్పటివరకు యాభై కి పైగా మెగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం, వైద్య పరీక్షలు చేయించడం, మందులను యిప్పించడం వంటివి చేసి విడిచిపెట్టబడి, నిర్లక్ష్యంగా నెట్టివేయబడిన వారిని చేరదీయడం సామాన్య ప్రజలకు సాధ్యం కానిది హృదయం నిండా కారుణ్య నదులు ప్రవహించే వారికే సాధ్యం. అందరికీ వుండే సమయం రోజుకు ఇరవై నాలుగు గంటలే కానీ ఇటువంటి నిస్వార్ధ దయా హృదయులు మాత్రమే తమ సమయం, డబ్బు, శ్రమ, ఆరోగ్యం మొత్తం సమాజంలోని నిరాశ్రయులకే అంకితం చేయగలరు. ఇంతటి సౌజన్యమూర్తి, మానవీయ మహా శిఖరం కుసుమ భోగరాజు పుట్టిన రోజు ఏప్రిల్ 1. ఇంతటి ఉత్తమోత్తమ మానవీయ చిరునామాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం కనీస బాధ్యత. అటువంటి ప్రోత్సాహాన్ని అందించడంలో ప్రజాపాలన దినపత్రిక ఎప్పుడూ ముందే వుంటుంది. హ్యాపీ బర్త్ డే డాక్టర్ లయన్ కుసుమ భోగరాజు.

## ఏప్రిల్ లో యాదవుల ఖాతాల్లో లక్షా డెబ్బై ఐదు వేలు జమ



మందమర్రి మార్చి 31 ప్రజాపాలన ప్రతినిది: యాదవుల ఖాతాల్లో ఏప్రిల్ నెల నుండి లక్షా డెబ్బై వేలు జమ టి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయనున్నట్లుగా మంచిర్యాల జిల్ల యాదవ సంఘం జిల్లా అద్యక్ష్యుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. గురువారం స్థానిక ఇందూ గార్డెన్ వద్ద జరిగిన సమావేశంలో బండి సదానందం మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి కేసిఆర్ యాదవుల సంక్షేమానికి 11వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిదిందని బండి సదానందం అన్నారు. ఏప్రిల్ నెల నుండి యాదవుల ఖాతాలలో ఒక లక్షా డెబ్బైవేల రూపాయలు జమ అవుతాయని ఆయన తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అణగారిన కులాలను పట్టించుకున్న సందర్భాలు లేవని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ వర్గాల సంక్షేమనికి అభివృద్ధికి ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. యావత్ భారత దేశం తెలంగాణ వైపు చూస్తుందని అన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ మహానగరం స్వర్గదామంగా మారిందని దీనికి ఐటిశాఖ మంత్రి కేటిఆర్ కృషే కారణమని అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలోని యాదవులకు ఏప్రిల్ నెల నుండి వారి ఖాతాలో లక్షా డెబ్బై అయిదు వేలు జమ చేస్తున్నారని తెలిపారు. సంచార జీవనం సాగించే యాదవులకు ఆర్దిక ప్రగతి సాదించే దిశగా చేయుతనివ్వడంతో పాటు ఇతరులకు ఆదర్శంగా నిలిచేలాచేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా యాదవులంతా టిఆర్ ఎస్ తరుపున పెద్దఎత్తున ప్రచారం చేయడంతో పాటు అభ్యర్దుల విజయానికి కంకణబద్దులై పనిచేస్తారని అన్నారు. త్వరలోనే మంచిర్యాల జిల్లా కేంద్రంలో యాదవుల మహాసభ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి మద్దెల శివకుమార్‌కు ప్రతిష్టాత్మక డాక్టరేట్ ప్రధానం...



భద్రాద్రి కొత్తగూడెం : కవిగా రచయితగా గాయకుడిగా సమాజ సేవకుడిగా సామాజిక అభ్యుదయం కోసం ఎన్నో సంఘాల కు సమర్థవంతమైన నాయకత్వం వహిస్తున్న నాయకుడిగా మద్దెల శివ కుమార్ గత 30 సంవత్సరాలుగా సాహిత్య సాంస్కృతిక కళా రంగాల లోనూ విద్యా రంగం ఆధ్యాత్మిక రంగం దళిత సామాజిక సేవా రంగాలలోనూ తనదైన ప్రత్యేక శైలిలో సొంత డబ్బులను ఖర్చు పెడుతూ పేదవారిని అభాగ్యులను అన్నార్తులను ఆదుకుంటూ అండగా నిలుస్తూ అందరికీ తన ప్రేమను సంతోషాన్ని ఆనందాన్ని పంచుతూ అన్యాయాన్ని అక్రమాన్ని ఎదిరిస్తూ సరిచేస్తూ నిరంతరం సామాజిక చైతన్యం కోసం కృషి చేయడం ఎంతో ప్రశంసనీయమని ఈనాడు వారి విశిష్ట సేవలను గుర్తించి అమెరికన్ యూనివర్సిటీ లు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేయడం మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండ శ్రీనివాస్ ఉద్ఘాటించారు. ఇటీవల హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లోస్క్వేర్ రీచ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ అబ్రహం లింకన్ నేతృత్వంలోప్రతిష్టాత్మక ర అమెరికన్ యూనివర్సిటీ లైన హోలీ స్పిరిట్ యూనివర్సిటీమరియు ద డే స్ప్రింగ్ యూనివర్సిటీలు సంయుక్తంగా అత్యంత వైభవంగా అతిరథ మహారథుల సమ్మేళనంతో కొత్తగూడెం కళామతల్లి ముద్దుబిడ్డ కవి సినీ గీత రచయిత గాయకు లు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్మద్దెల శివ కుమార్ కు ఏర్పాటు చేసిన గౌరవ డాక్టరేట్ ప్రధాన కార్యక్రమంలోఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గౌరవ డాక్టరేట్ అందుకున్న మద్దెల శివకుమార్ స్పందిస్తూ ఈ ప్రతిష్టాత్మక డాక్టరేట్ తాను గత 30 సంవత్సరాలుగాస్వ ప్రయోజనాన్ని ఆశించకుండా సామాజిక చైతన్యం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వివిధ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను లభించిన గుర్తింపు అనితాను ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చానని మహాపురుషుల మహానుభావుల త్యాగధనుల సూక్తులను తాను ఎల్లప్పుడూ పాటిస్తూ తన జీవన విధానంగా అలవర్చుకున్నాను అని నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుము ౧ ఏసుక్రీస్తుఈ సమాజంలో ప్రతి ఒక్కరూ సమాన స్వాతంత్రం తో సమాన స్వేచ్ఛతో సమాన హక్కులతో జీవించాలి అంబెద్కర్ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నారు .ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ బండ శ్రీనివాస్ ,శ్రీమాన్ దైవజ్ఞశర్మ పాస్టర్ అబ్రహం లింకన్ లతో బాటు ప్రముఖ సినీ సంగీత దర్శకులు శ్రీ ఘంటాడి కృష్ణ అమెరికన్ యూనివర్సిటీల ప్రతినిధులుబ్రదర్ అబ్రహం బ్రదర్ ఆనంద్ ప్రముఖ వైద్యులు సామాజిక సేవా తత్పరులు డాక్టర్ ఓ గూరి నాగేశ్వరరావు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానంద రావు ఆదర్శ ఫౌండేషన్ అధినేత సామాజిక సేవా తత్పరులు డాక్టర్ కుసుమ భోగరాజు రిటైర్డ్ సిజిహెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ జూపాక మహేష్ సైకాలజిస్ట్ మరియు సోషల్ కోఆర్డినేటర్ లెక్చరర్ బాలకృష్ణ సామాజిక ఉద్యమకారులు కిరణ్ మాదిగ ప్రముఖ వైద్యులు సమాజసేవకులు డాక్టర్ నరోన్‌రిటైర్డ్ డీఈవో శ్రీమతి సరోజినీ దేవి రిటైర్డ్ ఇంజనీర్ రా సూరి కొమరయ్య శ్రీమతి సావిత్రి కళాకారులు శ్రీమతి ఆమని సుభాష్ అల్లి శంకర్ సినీ నటులు టి ధనరాజ్ సిని కొరియోగ్రాఫర్ శ్రీ రామన్న ప్రముఖ బిల్డర్ శ్రీ అశోక్ అభిషేక్ జెరూస వర్షిత కొత్తగూడెం నుండి ప్రత్యేకంగా విచ్చేసిన పొన్నెకంటి సంజీవ రాజు లావుడియా సత్యనారాయణవిల్సన్ బాబు( స్టాలిన్) పోలీస్ కళాకారులు డైరెక్టర్ సత్యనారాయణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## 'మీలో ఎవరు లెజెండ్ బహుజన్" కార్యక్రమానికి రూ.2000/- స్పాన్సర్ షిప్ ప్రకటించిన అంబేద్కర్ సేవా సమాజం ప్రెసిడెంట్ మండపాటి ప్రేమానంద్ కుమార్



కర్లపాలెం 31 మార్చి (ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" అనే కార్యక్రమానికి అంబేద్కర్ సేవా సమాజం ప్రెసిడెంట్ మండపాటి ప్రేమానంద కుమార్ ?2,000/- స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 'మీలో ఎవరు లెజెండ్ బహుజన్" కార్యక్రమానికి రూ.1000/- స్పాన్సర్ షిప్ ప్రకటించిన బండి ప్రేమకుమారి



బాపట్ల 31 మార్చి (ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" అనే కార్యక్రమానికి బండి ప్రేమ కుమారి బాపట్ల రూ. 1,000/- స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమకుమారి మాట్లాడుతూ బహుజనులందరూ ముందుకు వచ్చి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మా భూములను ఎందుకు కొలుస్తున్నారో తెలపాలి

**బెల్లంపల్లి ఆర్ డి ఓ కు,తాసిల్దార్ కు బుదా కుర్దు గ్రామస్తుల విజ్ఞప్తి**



బెల్లంపల్లి మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి: మా తాతల ,తండ్రుల, నుండి వంశపారంపర్యంగా, సాగు చేసుకుంటున్న భూములను ఇటీవల రెవెన్యూ అధికారులు ఎందుకు కొలతలు చేపడుతున్నారో, తెలపాలని, బెల్లంపల్లి ఆర్ డి ఓ కు, తాసిల్దార్ కు మండలంలోని బుదా కుర్దూ గ్రామ రైతులు గురువారం నాడు వినతి పత్రం అందించారు.అనంతరం రైతులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని బుదా కుర్దు గ్రామంలో సర్వేనెంబర్ 68 లో మా తాత, తండ్రుల కాలం నుండి, వంద సంవత్సరాలకు పైబడి వారసత్వంగా వస్తున్న భూములను సేద్యం చేసుకుంటూ, జీవనోపాధి గడుపుతున్నామని, అట్టి భూముల్లో రెవెన్యూ అధికారులు, ఇటీవల కొలతలు చేపట్టారని, మాకు తెలియకుండా కొలతలు ఎందుకు చేపడుతున్నారని, ఇప్పటికైనా గ్రామసభ నిర్వహించి కొలతలు ఎందుకు చేపడుతున్నారో, తెలపాలని బెల్లంపల్లి ఆర్ డి ఓ కు, తాసిల్దార్ కు వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు.మాకు ఏకైక జీవనాధారమైన ఆ భూములే, మాకు ఆధారమని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కొలతలు ఆపివేసి, మా భూములను మాకే అప్పగించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో రైతులు భత్తుల రవి, నలిమెల నాగేష్, మడి పెద్ది రాములు, గుంపుల బక్కయ్య, బియ్యాల పాపయ్య, సిరి పోతుల శంకరమ్మ, సెరెల్లి రాజేశ్వరి ,సెరెళ్ళి లింగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు యువకుడి బలి..

(మొదటి పేజీ తరువాయి)

డీసీపీ నేతృత్వంలో డ్రగ్స్ పెడ్లర్‌లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగానే పోలీసులు నల్లకుంట, జూబ్లిహిల్స్ పోలీసుస్టేషన్‌ల పరిధులలో పలువురు యువకులను అరెస్టు చేసి వారి నుంచి డగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని విచారించగా ఇటీవలే గోవా వెళ్ళిన యువకులకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చాయి. దీని ఆధారంగా పోలీసులు దర్యాప్తు జరుపుతుండగా, నల్లకుంట ప్రాంతంలో బీటెక్ విద్యార్థి ఒకరు డ్రగ్స్‌ను ఓవర్ డోస్ తీసుకుని అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. యువకుడితో పాటు గోవాకు వెళ్ళిన వారెవరని ఆరా తీసిన పోలీసులు వారిని కూడా గుర్తించి అందరినీ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్ తీసుకున్న యువకుడు మృతి చెందాడు.

## 36 జిల్లాలకు మినహాయింపు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలనే డిమాండ్ మరింత ఊపందుకుంది. నాగాలాండ్‌లో ఈ చట్టాన్ని ఉపసంహరించే అంశాన్ని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని గత ఏడాది ఏర్పాటు చేసింది. గత ఏడాది డిసెంబరు 23న కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఓ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియో, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వై పట్టోన్, టీఆర్ జెలియాంగ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, మంచి నిర్ణయాలు తీసుకునే సత్తాగల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం అత్యంత ముఖ్యమైన చర్యను చేపట్టిందని తెలిపారు. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం ప్రకారం నాగాలాండ్, అస్సాం, మణిపూర్ రాష్ట్రాల్లోని కల్లోలిత ప్రాంతాలను తగ్గించాలని నిర్ణయించిందన్నారు. అనేక దశాబ్దాల అనంతరం ఈ చర్యను తీసుకున్నట్లు తెలిపారు.

# జులై 5 న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం: మంత్రి తలసాని



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : హైదరాబాద్ నగరంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలలో ఒకటిగా పేరొందిన శ్రీ బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణాన్ని ఈ సంవత్సరం జులై 5 వ తేదీన నిర్వహించనున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో బల్కంపేట అమ్మవారి ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ,అమీర్ పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సి ఈ సీతారాములు, ఈ ఓ అన్నపూర్ణ, దేవాదాయ శాఖ స్తపతి వల్లి నాయగం, జోనల్ కమిషనర్ రవి కిరణ్, వాటర్ వర్క్స్ జి ఎం హరి శంకర్, పంజాగుట్ట ట్రాఫిక్ ఏ సి పి గణేష్, ఎస్ ఆర్ నగర్ ఇన్ స్పెక్టర్ సైదులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తూ అమ్మవారి కళ్యాణాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కళ్యాణానికి నగరం నుండే కాకుండా రాష్ట్రం నలుమూలలు, ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అమ్మవారికి భక్తులు మొక్కుల రూపంలో సమర్పించిన బంగారంలో 2.5 కిలోల బంగారంతో అమ్మవారికి బోనం తయారు చేయించాలని, దేవాలయంలో ప్రస్తుతం ఉన్న రుద్రాక్ష మండపం చెక్క పై వెండి తొడుగులతో ఉన్నదని, దాని స్థానంలో నూతనంగా రాతి రుద్రాక్ష మండపము ఏర్పాటుచేసి బంగారు తాపడము చేయించాలని సమావేశంలో నిర్ణయించారు. అంతేకాకుండా ఆలయంలోని పోచమ్మ, నాగదేవత అమ్మవారి ఆలయ దర్వాజలు, తలుపులు, రాజగోపురం వద్ద గల దర్వాజ కు వెండి తాపడం చేయించాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రస్తుతం అమ్మవారి కళ్యాణం నిర్వహించే విగ్రహం చిన్నదిగా ఉన్నదని, 5 అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాన్ని మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి సహకారంతో తమిళనాడు లోని కుంభకోణం నుండి తెప్పించనున్నట్లు కమిటీ సభ్యులు, అధికారులు తెలపగా, అమ్మవారి కళ్యాణం నాటికి పెద్దసైజు విగ్రహాన్ని తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా అమ్మవారి ప్రసాదం లడ్డు ను తిరుపతి లడ్డు తరహాలో తయారు చేసి అందించే విధంగా ఒక కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కమిటీ సభ్యులు తిరుపతి వెళ్ళి లడ్డు తయారీ కి సంబంధించి అధ్యయనం చేసి వస్తుందని దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ వివరించగా, వీలైనంత త్వరగా కమిటీ వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తిరుపతి దేవాలయ అధికారులతో తాను మాట్లాడతానని మంత్రి చెప్పారు. అత్యంత రుచికరంగా తయారు చేసి భక్తులకు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆలయ ట్రస్టీ సాయిబాబా గౌడ్, కమిటీ సభ్యులు అశోక్ యాదవ్, ఉమానాద్ గౌడ్, బలరాం, శ్రీనివాస్ గుప్తా, నారాయణరాజు, టౌన్ ప్లానింగ్ రమేష్ పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా దళిత బంధు లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ

## విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ బ్యూరో 31 మార్చి ప్రజాపాలన : నేడు దళిత కుటుంబాలు అద్భుతాలు చూస్తున్నారు అంటే ముఖ్యమంత్రి ఆలోచనల ప్రతిఫలమేనని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు. వికారాబాద్ జిల్లాలో 358 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 35.80 కోట్ల రూపాయలకు సంభందించి మొదటి విడతలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో 92 మంది లబ్ధిదారులకు కార్లు, ట్రాక్టర్లు, జేసీబీ లు, ఆటో ట్రాలీలు, డైరీ, పౌల్ట్రీ తదితర యూనిట్లను జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యేలతో కలిసి పంపిణీ చేసిన మంత్రి సబితా రెడ్డి.

ఆర్థికంగా బలపడాలంటే చేతిలో చిల్లిగవ్వ లేకుండే, ఇంకా మాకు దిక్కేవరు అనుకుంటున్న సమయంలో దేవుని వలె ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం పెట్టి పది లక్షలు ఇస్తూ మా జీవితాల్లో వెలుగులు నింపారని పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఆనందభాష్పాలు రాల్చారు. మా కుటుంబాల్లో నేడు పండుగ వాతావరణం నెలకొందని, ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో ఆర్థికంగా ఎదిగి అందరికి ఆదర్శంగా నిలుస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధించక ఎం చేస్తారు అనే వాళ్ళకి నేడు తెలంగాణ రాష్ట్రములో అమలవుతున్న పథకాలే నిదర్శనమని వెల్లడించారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతులు ఎదిగారు అంటే అందుకు కేసీఆర్ ప్రభుత్వ విధానాలే కారణమని గుర్తు చేశారు. 24 గంటల విద్యుత్, పంట పెట్టుబడి సహాయం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచటంతోనే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. అందరికి బంధువు కేసీఆర్ దేశానికి ఆత్మ బంధువు కావాలని కొరుకుందాని ఆకాంక్షించారు. రైతులకు రైతు బంధు, దళితులకు దళిత బంధు, ముదిరాజ్ లకు చేపల పంపిణీ, యాదవులకు గొర్రెల పంపిణీ తో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని వివరించారు. వికారాబాద్ జిల్లాల్లో మహిళ సంఘాలకు 421 కోట్ల రుణాలు ఇచ్చారని స్పష్టం చేశారు. మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీర్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదని ప్రశంసించారు. లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ప్రతిపక్షాల్లో ద్వేషం వ్యక్తం అవుతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మనిషి, ప్రజల కోసం నిరంతరం ఆలోచించి అనెక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. మొదటి విడతలో దళిత బంధు కింద 4 వేల కోట్లు విడుదల చేశారని గుర్తు చేశారు. బడ్జెట్ లో 17700 కోట్లు కేటాయించి 2 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరేలా కృషి చేశారన్నారు. అందరికి దశల వారీగా దళిత బంధు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు రక్షణ కవచ%శీ%గా రక్షణ నిధిగా నిలుస్తుందన్నారు. వివిధ యూనిట్లు స్వాధీనస్తూ, ముందడుగు వేస్తున్న లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం అయ్యాయని పేర్కొన్నారు. దళిత బంధు కూడా దేశానికి దిక్సూచిగా నిలుస్తుందని కొనియాడారు. ఆరు నెలల తర్వాత మళ్ళీ లబ్ధిదారులను కలిసి, మీ ప్రగతిని వచ్చి చూస్తామని హెచ్చరించారు. మీరు ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధి ఇవ్వాలని హితవు పలికారు. వాషింగ్ మిషన్ లతో చాకలి వారు ఉపాధి కొల్పాయారు, ఫ్రిజ్ లతో కుమ్మరి వారు కుల వృత్తికి దూరం అయ్యారు, గ్రామాల్లోకి వెళ్లినపుడు ఆయా కుల వృత్తుల వారి జీవన స్థితి గతులను అధ్యాయనం చేయమని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆశీర్వాదాలు అందించండి. రాష్ట్ర ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించే విధంగా చేయూతనివ్వండని సూచించారు. ఈ కార్యక్రమంలో హాజరైన జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, కాలె యాదయ్య, పైలట్ రోహిత్ రెడ్డి, కలెక్టర్ నిఖిల, అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, ఎంపీపీలు, ళజడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఆశాదీపం గ్రంథాలయం

### విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి



వికారాబాద్ బ్యూరో 31 మార్చి ప్రజాపాలన : నిరుద్యోగ యువత కోసం గ్రంధాల యాలలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ హాల్ లో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో 91 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు వీలుగా 80 వేల ఉద్యోగాల నియామకానికై నోటిఫికేషన్లు జారీ చేయడం జరుగుతుందని అదేవిధంగా 11 వేల కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 గ్రంథాలయాలకు గాను 110 గ్రందాలయాలలో పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ పుస్తకాలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. పేద మధ్యతరగతి నిరుద్యోగ యువతకు పోటీపరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేందుకు ఇవి ఎంతగానో దోహద పడతాయని ఆమె అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత గ్రంథాలయాలలో ఇంకా ఏమైనా స్టడీ మెటీరియల్ కావలసి వస్తే వాటిని సూచించ వలసిందిగా ఆమె తెలిపారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాలను సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. నియోజకవర్గాలలో పోటీ పరీక్షలకు శాసనసభ్యులు ఉచిత శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు తోడ్పాటును అందించేందుకు ముందుకు వస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జోనల్ వ్యవస్థను పటిష్టం చేసి శాశ్వత పరిష్కారం దిశగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను మొదలుపెట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి ఈ కార్యక్రమం లో భాగంగా ప్రతి పాఠశాలలో ఆంగ్ల బోధన చేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం 7 వేల కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, జెడ్పి చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, కొప్పుల మహేష్ రెడ్డి , కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ నిఖిల, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద పటేల్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ కుమార్, వివిధ మండలాల ఎంపీపీలు జెడ్పీటీసీలు ఎంపీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు 24గంటలు ఉచిత ఇద్యుత్,కోతలు లేకుండా ఇవ్వాలి

### రైతులకు అండగా బీజేపీ



పాలేరు మార్చి 31 ప్రజా పలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా.రవికుమార్ రాష్ట్ర అధ్యక్షులు బండి.సంజయ్ పిలుపు మేరకు ఈరోజు నేలకొండపల్లి బీజేపీ మండల కమిటీ అధ్యర్యంలో, తహసీల్దార్ గారికి మెమోరాండం ఇవ్వటం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24గంటలు ఉచిత కరెంట్, ఇవ్వకుండా రోజుకు కేవలం 5,6, గంటల కరెంట్, మాత్రమే ఇస్తూ రైతులు,పంట చేతికి వచ్చే సమయంలో, కరెంట్ కోతలు పెట్టి, రైతులను ఇబ్బంది పెడుతుంది, రైతుకు నాణ్యమైన ఇద్యుత్, 24గంటలు ఉచితంగా ఇవ్వాలని డిమేండ్ చేస్తూ,బీజేపీ పట్టణ కమిటీ అధ్యర్యంలో స్థానిక తహసీల్దార్ గార్కి మెమోరాండం ఇవ్వటం జరిగింది,24గంటలు రైతులకు ఉచిత ఇద్యుత్ కోసం బీజేపీ నిరంత్రం పోరాటం చేస్తుంది, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా.రవికుమార్,మండల అధ్యక్షుడు మన్నే.కృష్ణారావు,మండల కిసాన్మోర్చా అధ్యక్షుడు బండి.నగలింగేశ్వరరావు,మైనార్టీ మోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యులు షరీఫ్టీన్ మాలోత్. రంగా, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ దేవస్థానంలో అనువంశిక అర్చకుల హక్కులు పునరిద్ధరించండి:

### తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సంకేపల్లి సుధాకర్ శర్మ



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటిగా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వంశపారంపర్యంగా పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్న అనువంశిక అర్చకులకు వారి హక్కుల ను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సంకేపల్లి సుధాకర్ శర్మ. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి అర్చకులకు ట్రెజరీ ద్వారా వేతన సౌకర్యం కల్పించారని,ధూప దీప నైవేద్యాలచేస్తున్న అర్చకుల బాగోగులు చూసారన్నారు.అయితే 1996 నాటి నుండి పెద్ద దేవాలయాలలో అనువంశిక అర్చకత్వం పునరుద్ధరించలేదని,128 కి పైగా పేద అర్చక కుటుంబాలు అనువంశిక అర్చకత్వం నే వృత్తిగా,బ్రతుకుతెరువుగా ఆధారపడి ఉన్నారని వారికి న్యాయం చేయమని ముఖ్యమంత్రి కేసీఆర్ కు,మంత్రి కేటీఆర్ కు,రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు. బోయినపల్లి వినోద్ కుమార్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి సుధాకర్ శర్మ తో పాటు మామిడి పల్లి కృష్ణమూర్తి, గర్షకుర్తి వెంకటేశ్వర్లు లతో పాటు పెద్ద ఎత్తున అర్చకులు పాల్గొన్నారు.


## పెరిగిన గ్యాస్, మరియు నిత్యవసర వస్తువులు మరి, పెట్రోలు, డీజిల్, ధరలు వెంటనే తగ్గించాలి..



పాలేరు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఏఐసిసి టి పి సి సి పిలుపువేరకు నేలకొండపల్లి గ్రామంలోని, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్, మరియు నిత్యవసర వస్తువులు మరి, పెట్రోలు, డీజిల్, కు నిరసనగా ,నేలకొండపల్లి సెంటర్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మాట్లాడుతూ ఈనాడు దేశంలో, రాష్ట్రంలో, పేద ప్రజలు బతికే రోజులు కావు ,ఎందుకంటే పేద ప్రజలకు నిత్యం అవసరం ఉండే, గ్యాస్. రెండు నెలలకు ఒకసారి పెంచుకుంటూ ,పోతూ ఈరోజు 1025, పదివందల ఇరవై ఐదు రూపాయలకు కేంద్ర ప్రభుత్వం పెంచడం జరిగింది, అదే ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్యాస్ ధర 400 రూపాయలు మాత్రమే ఉండేది, ఈనాడు బిజెపి ప్రభుత్వం ఈ విధంగా పెంచుకుంటూ పోతే సామాన్య ప్రజలు గ్యాస్ బంద్ చేసుకొని కట్టెల పోయి , పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది, అలాగే పెట్రోల్ , డీజిల్, బస్ చార్జీలు , విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకులు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 185 రూపాయలకు, 9 రకాల సరుకులు ఇవ్వగా, ఈనాడు కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఒక బియ్యం, మాత్రమే ఇస్తుంది, కేంద్రంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ, ఉన్నంతకాలం దేశంలో పేదప్రజలు బతికే రోజులు కావు, కావున కేంద్రంలో బీజేపీ పార్టీ ని, రాష్ట్రంలో తెలంగాణ పార్టీని, రాబోవు కాలంలో తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్, నేలకొండపల్లి మాజీసర్పంచ్ మామిడివెంకన్న ,నేలకొండపల్లి ఉప సర్పంచ్ లక్కమ్ ఏడుకొండలు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడి బోయిన వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కె ఖాజా మియా, అభిమానులు , పాల్గొన్నారు.


## బిల్ కలెక్టర్ ల కృషి అనిర్వచనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ గొల్లపల్లి మంజుల రమేష్



వికారాబాద్ బ్యూరో 31 మార్చి ప్రజాపాలన : బిల్ కలెక్టర్ ల కృషి ఫలితమే పన్ను వసూళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 8వ ర్యాంకు సాధించిందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుళ్ళపల్లి మంజుల రమేష్ కొనియాడారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశపు హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గా పన్నుల వసూళ్లలో ఎనిమిదవ ర్యాంకు సాధించడం వికారాబాద్ మున్సిపాలిటీ సిబ్బందికి గర్వకారణమని కొనియాడారు. బిల్ కలెక్టర్లు 94 శాతం పన్నులు వసూలు చేసి వికారాబాద్ మున్సిపాలిటీకి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని గుర్తు చేశారు. పట్టణ ప్రజలు సకాలంలో పనులు చెల్లించి వికారాబాద్ మున్సిపాలిటీ సహకరించడం అభినందనీయమని ప్రశంసించారు 3 కోట్ల 32 లక్షల 53 వేల రూపాయలు పన్ను వసూలు చేయాల్సి ఉండగా మూడు కోట్ల 12 లక్షల 63 వేల రూపాయలు వసూలు చేయడం బిల్ కలెక్టర్ల కృషి అనిర్వచనీయం అభినందించారు. ఆస్తిపన్ను మున్సిపాలిటీ అభివృద్ధికి గుండెకాయ లాంటిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం కౌన్సిలర్లు శ్రీదేవి స్వాతి ఆర్ఓ శివకుమార్ ఆర్ఐ శివకుమార్ ఆర్ టి పి ఓ శ్రీధర్ రాయుడు మున్సిపల్సిబ్బంది పాల్గొన్నారు.

## బోనకల్ మండల కేంద్రంలో ఏసీపీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



బోనకల్, మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి :జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు బోనకల్ మండల కేంద్రంలో వైరా సబ్ డివిజన్ ఏసీపీ స్నేహ మోహ్రా ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజాము నుండి 80 మంది పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రతి ఇల్లు తనిఖీ చేశారు. వాహనాలు ఉన్నవారికి వాహనదారుల నుండి సరైన పత్రాలు ఉన్నయా లేవా అని అడిగి తెలుసుకొని పత్రాలు లేని వాహనాలకు సీజ్ చేయడం జరిగింది. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా గుట్కా మద్యం అమ్మే వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సరైన పత్రాలు లేని మోటార్ సైకిళ్ళు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 2500 రూపాయల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ప్రజల రక్షణ, భద్రతా భావం కల్పించడం కోసం సమస్యలు నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఈ ప్రోగ్రాం నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర సీఐ మురళి, బోనకల్ ఎస్ఐ తేజావత్ కవిత తో పాటు వైరా సబ్ డివిజన్ లో గల ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రంగిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడు నియోజకవర్గ మాజీ ఇంచార్జి బొమ్మెర రామ్మూర్తి ఆత్మ కమిటీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు మాతృమూర్తి ఇటీవల చనిపోయినందున దేశినేని పాలెం వారి గృహము నందు వారి కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నియోజకవర్గ మాజీ ఇంచార్జి బొమ్మెర రామ్మూర్తి వారి వెంట తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బోబ్బిళ్ళపాటి బాబురావు , టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దోర్నాల దినకర్, చైతన్య, సతీష్ పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులమూడి మరియన్న , హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమనందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 01, ఏప్రిల్ 2022


## ప్రమాదకర పోకడలు

ఇది భగత్ సింగ్ బలిదానం చేసిన మాసం. తమకు కంటి నిండా కునుకు లేకుండా చేసినందుకు కక్ష బూని 23 ఏళ్ల చిరుప్రాయంలోనే ఈ వీరుణ్ణి పరాయి పాలకులు చిదిమేశారు. మరణశిక్ష కోసం ఎదురుచూస్తూ జైల్లో గడిపినప్పుడు దేశంలో సాగుతున్న మత ఘర్షణల సంగతి విని ఆయన ఎంతో ఆవేదనతో చెప్పిన మాటలు ఇప్పటికీ అందరూ స్మరించుకోదగ్గవి. 'వర్తమాన స్థితిగతులను చూస్తుంటే ఈ దేశం ఏమైపోతుందోనన్న ఆవేదన కలుగుతోంది. నా కళ్ల వెంట రక్తాశ్రువులు స్రవిస్తున్నాయి' అని ఆయన అన్నాడు. మన ఇల్లు, మన చదువు మనకు వివేకం నేర్పించలేనప్పుడు కనీసం భగత్ సింగ్ వంటి నిష్కళంక దేశభక్తుల పలుకులైనా స్ఫురణకు రావాలి.కానీ ఇతరత్రా రోజుల మాట అటుంచి ఆయన బలిదానం చేసిన మాసంలోనైనా కొందరికి యుక్తాయుక్త విచక్షణ ఉండటం లేదని కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న ఉదంతాలు వెల్లడిస్తున్నాయి. కర్ణాటకలో ఆలయ పరిసరాల్లో అన్య మతస్తుల దుకాణాలుండటానికి వీల్లేదని హిందూత్వ సంఘాలు వీరంగం వేస్తుంటే... కేరళలో ఒక దేవస్థానం బోర్డు హైందవేతర మహిళన్న కారణంతో ఒక భరతనాట్య కళాకారిణి ప్రదర్శనను అడ్డుకుంది. దుకాణదారులను మతం ప్రాతిపదికన దూరంపెట్టే పోకడల్లో తాము జోక్యం చేసుకోలేమని సాక్షాత్తూ ప్రభుత్వమే కర్ణాటక అసెంబ్లీలో భగత్‌సింగ్ వర్ధంతి రోజున ప్రకటించింది. ఆ మర్నాటినుంచి హిందూత్వ సంస్థలు మరింతగా రెచ్చిపోయాయి. దక్షిణ కన్నడ జిల్లాలో మొదలైన ఈ తంతు రాష్ట్రమంతా విస్తరిస్తోంది. కేరళలో సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ సర్కారుంది. అక్షరాస్యతలో ఆ రాష్ట్రం అగ్రభాగాన ఉంది. కానీ మత వివక్ష మాత్రం అక్కడ రాజ్య మేలుతోంది! ఈ దేశ చరిత్ర తిరగేస్తే తమ తమ మత విశ్వాసాలు ఏమైనప్పటికీ సాధారణ పౌరు లంతా సామరస్యంతో, సుహృద్భావంతో మెలగడం కనబడుతుంది.ఒకరి పండుగల్లో మరొకరు పాల్గొనడం, ఊరేగింపులు, ఉత్సవాల్లో భాగస్తులు కావడం దర్శనమిస్తుంది. ఈ ఆచరణలో నుంచే మన రాజ్యాంగంలోని సెక్యులర్ భావనలు మొగ్గతొడిగాయి. రాజ్యాంగ నిర్ణాయక సభలోని సభ్యుల్లో అత్యధికులు అన్ని ఒత్తిళ్లనూ అధిగమించి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలు ప్రాతిపదికగా ఈ రాజ్యాంగాన్ని రూపొందించారు. కానీ రాజకీయ పక్షాల నాయకులు, పాలకుల్లో కొందరు దీనికి తూట్లు పొడిచే దురాలోచన చేస్తున్నారు. అన్య మతస్తులపై లేనిపోని నిందలు మోపి, పరమత విద్వేషాలను రగిల్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలను విడదీసి తమ అధికారం శాశ్వతం చేసుకోవాలని కలగంటున్నారు. ఇది ఆందోళన కలిగించే పరిణామం. కర్ణాటకలో హిజాబ్ వివాదం రేపి నెల్నాళ్లు దాటింది. ఆ వివాదం పర్యవసానంగా వేలాదిమంది ముస్లిం బాలికల చదువులు ఆగిపోయాయి. వార్షిక పరీక్షలు రాద్దామనుకునే సమయానికి ఈ అనవసర వివాదాన్ని సృష్టించడం వల్ల వారికి ఏడాది చదువూ వృథా అయింది. తమ చర్యలు బేటీ పఢావో, బేటీ బచావో స్ఫూర్తికి విరుద్ధమైనవని కూడా అక్కడి పాలకులకు తోచలేదు. ఆ వివాదం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగానే ఇప్పుడు చిరు వ్యాపారులను మత ప్రాతిపదికన వేరు చేసి కొందరికి అవకాశాలు నిరాకరిస్తున్నారు. కర్ణాటకలో మార్చి మొదలుకొని మే నెల వరకూ వివిధ ఆలయాల్లో జాతరలు జరుగుతాయి. ఇందులో వేలాదిమంది భక్తులు పాల్గొంటారు.అలాంటి సమ యాల్లో వివిధ రకాల వస్తువులు అమ్మి లాభపడదామని ఎవరైనా ఆశిస్తారు. కానీ చాలా ఆలయాలు ముస్లిం దుకాణదారులకు డిపాజిట్లు వెనక్కిస్తున్నాయి. హిందూత్వ సంస్థల ఒత్తిళ్లతో ఇలా చేయక తప్పడం లేదని ఆలయ నిర్వాహకులు తమకు చెబుతున్నారని ముస్లింలు అంటుండగా, వారు స్వచ్ఛందంగా డిపాజిట్లు వెనక్కి తీసుకుంటున్నారని ఆలయాల బాధ్యులు చెబుతున్నారు. ఇలాంటి భయానక వాతావరణానికి దోహదపడినందుకు కాస్తయినా సిగ్గుపడాలన్న ఇంగిత జ్ఞానం పాలకు లకు లేదు. ఈ మతిమాలిన ఆలోచనలపై సొంత పార్టీలోనే అసమ్మతి స్వరాలు వినబడటం బీజేపీలో కనిపిస్తున్న సరికొత్త పోకడ. ముస్లిం దుకాణదారులపై నిషేధం విధించడం పిచ్చితనమని పార్టీ సీనియర్ నాయకుడు హెచ్ విశ్వనాథ్, పార్టీ శాసనసభ్యుడు అనిల్ బెనకే విమర్శించారు. దేశంలో ఇంకా ప్రజాస్వామ్య స్ఫూర్తి అంతో ఇంతో మిగిలి ఉన్నదని ఇలాంటి స్వరాలు భరోసా ఇస్తాయి. మన దేశ పౌరులు కోట్లాదిమంది తమ మత విశ్వాసాలు ఏమైనప్పటికీ ప్రపంచ దేశాల్లో స్వేచ్ఛగా వ్యాపార వ్యవహారాలు సాగిస్తున్నారు. చదువులు, ఉద్యోగాలు చేసుకుంటున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నారు. అసంబద్ధ ఆలోచనలు చేసేవారికి ఈ వాస్తవాలు కూడా అర్థమ వుతున్నట్టు లేదు. కేరళలో భరతనాట్య కళాకారిణి మాన్సియా జన్మతహా ముస్లిం. భరతనాట్యంలో మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ చేసిన మాన్సియా ఆ విశ్వవిద్యాలయానికే టాపర్‌గా నిలిచారు. ఆమె, ఆమె సోదరి భరతనాట్యాన్ని అభ్యసించడం ద్వారా మత విరుద్ధమైన పోకడలు పోతున్నారని ముస్లిం మత పెద్దలు ఆగ్రహించి చాన్నాళ్ల క్రితమే ఆ కుటుంబాన్ని వెలివేశారు. ఇన్నాళ్లకు హిందూ ఛాందసులు కూడా అదే బాటలో ఆమెకు అవకాశాన్ని నిరాకరించారు. తాను హిందువును పెళ్లాడిన వైనాన్నీ,ప్రస్తుతం హేతువాదిగా ఉంటున్న వాస్తవాన్నీ చెప్పినా ప్రయోజనం లేకపోయింది. 'మతములన్నియు మాసిపోవును.. జ్ఞానమొక్కటె నిలిచి వెలుగును' అన్నాడు మహా కవి గురజాడ. కానీ కాలం గడుస్తున్నకొద్దీ మన అజ్ఞానం ఊడలు వేస్తున్న ధోరణులు కనబడు తున్నాయి. ఇది ప్రమాదకరం.

## మూడు ముక్కలాట ముగియలేదా?




అమరావతిని రాజధానిగా కొనసాగించాలని, రైతులతో కుదుర్చుకున్న చట్టబద్ధ ఒప్పందం ప్రకారం వారికి కేటాయించిన ప్లాట్లను అభివృద్ధిపరిచి ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మార్చి 3న వెలువరించిన తీర్పులో స్పష్టం చేసింది. దీంతో రాజధాని విషయంలో నెలకొన్న సంక్షోభం సమసిపోయినట్టే అని ప్రజలందరూ సంతోషించారు. మూడో నెల, మూడో తేదీ నాడు రాజధాని విషయంలో జరుగుతున్న మూడు ముక్కలాటకు కోర్టు ముగింపు పలికిందని అందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెడుతుందని ఆశించారు. అయితే మార్చి 24న అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి రాజధాని విషయంపై చర్చించారు. ఆ చర్చలో భాగంగా శాసన వ్యవస్థకు నిర్దిష్టమైన విధానం ఉంటుందని, అటువంటి వ్యవస్థను చట్టం చేయకూడదంటూ కోర్టులు ఆదేశించజాలవని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ఆధారంగానే మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నామని, ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించి అసెంబ్లీయే సుప్రీం అని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు వ్యాఖ్యలు శాసన వ్యవస్థకు రాజ్యాంగం కల్పించిన బాధ్యతలు, హక్కులను కట్టడి చేసేవిగా ఉన్నాయని శాసనసభాపతి తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. దీంతో రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం ఆడుతున్న మూడు ముక్కలాటకు మరోసారి తెరలేపినట్టయింది. రాజధాని ప్రాంత రైతులతో పాటు ప్రజా సంఘాలు, అన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వ్యవహారశైలిపై దుమ్మెత్తి పోశారు. రాజధాని రైతుల సుదీర్ఘ పోరాటం తరువాత న్యాయస్థానం ఇచ్చిన తుది తీర్పుపై ఇప్పుడు మళ్ళీ చర్చించడం, కోర్టు తీర్పుకి వ్యతిరేకంగా మాట్లాడడం అంటే రాజ్యాంగ వ్యతిరేకం, కోర్టు ధిక్కారం, ప్రజాధనం దుర్వినియోగమే అని అనేకమంది విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్యాంగ నిర్మాతలు ముందు చూపుతో అన్ని వ్యవస్థలకు పరిధులు స్పష్టంగా ఏర్పాటు చేశారు. మెజారిటీ ఉంది కదా అని ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే రాజ్యాంగం చూస్తూ ఊరుకోదు. అధికారం చేతిలో ఉంది కదా అని నలహాదారులను నియమించుకున్నట్టు ఎవరిని పడితే వారిని కలెక్టర్లుగా నియమించుకోగలరా? ఇష్టారీతిన ప్రజాధనాన్ని ఖర్చుపెట్టగలరా? ఏకపక్షాన ఎవరికి వారు ఎన్నికలు నిర్వహించుకోగలరా? సొంతగా తీర్పులు ఇచ్చుకోగలరా? సాధ్యం కాదు.రాజధాని విషయానికి వస్తే, రైతులకు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించడం రాజ్యాంగ వ్యతిరేకం. ఆ విషయం ఈ ప్రభుత్వానికి తెలియంది కాదు. కాకపోతే వ్యక్తిగత కక్షలు, ఓ వర్గంపై పెంచుకున్న కక్ష, తనదంటూ మార్కు ఉండాలనే కాంక్షతో మూడు రాజధానులు అంటూ మొండి పట్టుదలతో ఒక మూర?పు నిర్ణయానికి శ్రీకారం చుట్టింది జగన్‌రెడ్డి ప్రభుత్వం. దానితో పాటు భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టింది. ఆ ప్రాంతాన్ని స్మశానంతోను, ఎడారితోను పోల్చి అవమానించింది. ఓ కులానికి అంటగట్టి నిందలు చేసింది. ముంపు ప్రాంతం అంటూ ఒకసారి, మూడు పంటలు పండే ప్రాంతం అంటూ మరోసారి ఆరోపణలు చేసింది. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేసిన రైతులను శారీరకంగానూ, మానసికంగానూ నానా ఇబ్బందులకు గురిచేసింది. అయినా కూడా పట్టువదలని విక్రమార్కుల్లా ఆ ప్రాంత ప్రజలు చేసిన పోరాటం ఫలించి న్యాయవ్యవస్థ సుదీర్ఘ చర్చ జరిపి ఇచ్చిన తుది తీర్పుపై ఇప్పుడు ప్రభుత్వం విమర్శలు గుప్పించడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడమే. ఈ ప్రాంతంపై ప్రేమ ఉంది కాబట్టే ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నానని చెపుతున్న ముఖ్యమంత్రి తన నివాసానికి కొద్దిపాటి దూరంలో దాదాపు ఎనిమిది వందల రోజులకు పైగా దీక్షలు చేసిన రైతులను ఎందుకు కనీసం పలకరించలేకపోయారో, ఎందుకు భరోసా ఇవ్వలేకపోయారో అసెంబ్లీలో చెపితే బాగుండేది. దానితో పాటు తాను ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అమరావతే రాజధానిగా అంగీకరిస్తున్నాం అని చెప్పి ఇప్పుడు మాట మార్చడం ఎంతవరకు సబబో చెప్పి ఉండాల్సింది. గత ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఖర్చుపెట్టిన వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఎందుకు దుర్వినియోగం చేయాల్సివచ్చిందో చెప్పాల్సింది. అంతే కాకుండా ఉత్తరాంధ్రలో వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం లాంటి ప్రాంతాల్లో కాకుండా అభివృద్ధి చెందిన వైజాగ్ నగరాన్ని, అదేవిధంగా రాయలసీమలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురంలో కాకుండా కర్నూలును రాజధానులుగా ఎందుకు నిర్ణయించుకున్నారో వివరించాల్సింది. ఇవేమీ మాట్లాడకుండా తమ అహం దెబ్బతిందనే అక్కసుతో మరోసారి రాజధాని విషయంలో మూడుముక్కలాటకు తెరలేపడం ఎంతవరకు సబబో జగన్‌రెడ్డి ప్రభుత్వమే ఆలోచించుకోవాలి. ఆర్టికల్ 258 (3) ప్రకారం ఒక రాజధాని నగరాన్ని నెలకొల్పేందుకు శాసనసభకు పార్లమెంటు ఇచ్చిన అధికారాన్ని ఏపీ శాసనసభ వినియోగించుకుంది. అలా అమరావతిని రాజధానిగా ఏకగ్రీవంగా ఎంచుకున్న తరువాత, మళ్ళీ మరోసారి చట్టం చేయడానికి, మార్చడానికి, విభజించడానికి అసెంబ్లీకి అధికారం లేదు. ఆర్టికల్ 4 కింద ఈ విషయంలో సర్వహక్కులూ పార్లమెంటువే. చట్టం చేసుకునే హక్కు ఒక్కసారి మాత్రమే శాసనసభకు ఉంటుంది. అది ఒకసారి ఏపీ శాసనసభ వినియోగించుకున్నది. రాజ్యాంగం ప్రకారం ఇది ఒక్కసారి మాత్రమే ఉండే అధికారం. హైకోర్టు తన తుది తీర్పులో చెప్పిందీ ఇదే. ఈ విషయం జగన్‌రెడ్డి ప్రభుత్వానికి తెలియకపోవడం విడ్డూరం. ఏ ప్రభుత్వమైనా కొత్తగా అధికారం చేపట్టినప్పుడు అంతకుముందు నెలకొన్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలే తప్ప, కొత్తగా సమస్యలు సృష్టించకూడదు. దానికి పూర్తి విరుద్ధంగా ఉన్న జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలూ రోడ్డున పడ్డారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది, సమస్యను సృష్టించిన ప్రభుత్వమే. ఇన్నాళ్ళూ కాలవశాన రాచరికాలు, రాజకీయ కారణాలతో పన్నెండు రాజధానులు వదులుకొన్న ఆంధ్రులు, నాయకుల అనాలోచిత నిర్ణయాలతో మరోసారి రాజధానిని వదులుకోవడానికి సిద్ధంగా లేరనే విషయం జగన్ ప్రభుత్వం గ్రహించాలి. మొండి పట్టుదలకు పోకుండా ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించి, రాజధాని రైతులకు చేయాల్సిన న్యాయంపై దృష్టి పెట్టాలి.

## బడ్జెట్‌పై చర్చించటమైనా మనకు వచ్చా?

ప్రజాస్వామ్యం పరిణతి చెందే క్రమంలో రాష్ట్ర శాసన సభలో, శాసన మండలిలో, పార్లమెంటు ఉభయ సభల్లో చోటు చేసుకోవాల్సిన చర్చల సరళి కూడా అదే మోతాదులో పరిణతి చెందాలి. దురదృష్టవశాత్తూ బడ్జెట్ అనగానే, అదేదో బ్రహ్మ పదార్థం అయినట్లు, అంకెలకే పరిమితమైనట్లు మన దేశంలో ఒక అభిప్రాయం ప్రబలిపోయింది. అన్ని స్థాయిలలోనూ అదే దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టగానే సహజంగా జరిగేది అధికార పార్టీ సభ్యులు దాన్ని ఆహా ఓహో అని పొగడడం, ప్రతిపక్ష సభ్యులు దాన్ని పనికిమాలిన బడ్జెట్ అని విమర్శించడం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇదే ధోరణి. ప్రతి రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాగుంది అనడం, అధికారంలో లేనప్పుడు సప్పగా వుంది అనడం కూడా మామూలే!బడ్జెట్ అనేది నిధుల కూర్పు. ఈ కూర్పు ఎలా ఉండాలి అనే విషయం మీదను, అది రాష్ట్రాలకు కానీ, దేశానికి కానీ ఎలా ఉపయోగపడాలి అనే విషయం మీదను సుదీర్ఘమైన కసరత్తు జరుగుతుంది. నిధుల కూర్పులో అప్పులు కూడా ఒక భాగమే. గత శతాబ్ది అరవయ్యవ దశకం తరువాతి కాలం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతున్నది. తదనుగుణంగానే మన భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా అభివృద్ధి చెందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేవలం 190 కోట్ల రూపాయలే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కూడా డాక్టర్ చెన్నారెడ్డి గారి హయంలో కేవలం 680కోట్ల రూపాయలే. ఇప్పుడేమో లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లు చూస్తున్నాం.ప్రజాస్వామ్య దేశంలో అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రణాళికా విభాగం. ప్రభుత్వ బడ్జెట్‌కు, ప్రయివేట్ బడ్జెట్?కు చాలా స్పష్టమైన తేడా ఉంటుంది. ప్రభుత్వ బడ్జెట్?కు మొదలు ఏయే రంగం మీద ఎంత వ్యయం చేయాలి, అవసరాలు ఎలా ఉన్నాయి వంటి విషయాలపై కూలంకషంగా చర్చించి ఒక ప్రణాళిక తయారు చేస్తారు. ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పన్నులు వేసే అధికారం ఉంటుంది. ఆ పన్నులు ఎక్కువ వేశారా, తక్కువ వేశారా అన్నది తేలేది ప్రజాకోర్టులలోనేఅంటే ఎన్నికలలో. ప్రజాస్వామ్యంలోని గొప్పదనమే అది. నిధుల కూర్పులో రాష్ట్రానికి వచ్చే పన్నులు, కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా, ఆర్థిక సంఘం ఇచ్చే గ్రాంట్స్, పన్నేతర రెవెన్యూ, మార్కెట్ బారోయింగ్స్ భాగంగా ఉంటాయి. ఇవన్నీ కలిపిన సమాహారమే బడ్జెట్.ఇలాంటి నిధుల కూర్పులో రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా ప్రచురించిన హాండ్ బుక్ లెక్కల ప్రకారం అనేక విషయాల్లో తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం అయినప్పటికీ అద్భుతాలు సాధిస్తున్నదని స్పష్టమవుతున్నది. ఇక తెలంగాణ రాష్ట్రం చేస్తున్నదన్న అప్పుల విషయానికొస్తే ప్రస్తుతం ఉన్న విజ్డమ్ ఆఫ్ ఎకానమీ ప్రకారమైనా, ఎకనామిక్ డైనమిక్స్ ప్రకారమైనా అలాంటి అప్పులను అప్పుగా పరిగణించకూడదు. దాన్ని వనరుల సమీకరణగా పరిగణించాలి. వనరులు అనేవి రకరకాల పద్ధతుల్లో వస్తాయి. పన్నుల ద్వారానో, పన్నేతర రెవెన్యూ ద్వారానో, మార్కెట్ బారోయింగ్స్ ద్వారానో ఇలా దానికి రకరకాల మార్గాలున్నాయి. వీటన్నిటి విషయంలోనూ తెలంగాణ రాష్ట్రం కఠోర క్రమశిక్షణ పాటిస్తున్నది. ఈ ప్రక్రియలో గతంలో ఎన్నడూ లేనటువంటి పారదర్శకతను ప్రవేశపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. ఉదాహరణకు రైతుబంధు కింద ఏభై వేల కోట్ల రూపాయల పైచిలుకు నిధుల విడుదల, వినియోగం పూర్తి పారదర్శకతతో జరిగింది. అప్పుల విషయానికి వస్తే దేశంలోని 28 రాష్ట్రాల్లో అప్పులు చేసే క్రమంలో తెలంగాణది 25వ స్థానం. అంటే, తెలంగాణ కంటే ఎక్కువ అప్పులు చేసిన రాష్ట్రాలు దేశంలో 24 ఉన్నాయి. బడ్జెట్ విషయంలో జరిగే చర్చల్లో కీలకాంశాలు మరుగున పడుతున్నాయి. అవి చర్చించే స్థాయికి రాష్ట్ర శాసనసభ రావాలి. భారతదేశంలో విత్తవిధానం కానీ, ఆర్థికపరమైన అంశాల మీద నియంత్రణ కానీ కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉన్నది. ఏ రాష్ట్ర ఆర్థిక విధానమైనా దీనికి లోబడి ఉండాల్సిందే. కొద్దిమేరకే స్వేచ్ఛ ఉంటుంది. కేంద్రం వ్యవహారం గొప్పగా ఉంటే దేశమంతా గొప్పగా ఉంటుంది. ఈ పరిస్థితిపై రాష్ట్రాల శాసనసభలు సమీక్ష చేయాలి. తదనుగుణంగా చర్చ జరగాలి.ఉదాహరణకు రాష్ట్రాల మార్కెట్ బారోయింగ్స్ వ్యవహారమే తీసుకుందాం. దీనికి సంబంధించి ఒక చట్టం ఉన్నది. దాన్నే ఎఫ్ఆర్‌బిఎమ్ లేదా ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మానేజ్‌మెంట్ అంటారు. దేశానికి పెద్దగా వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా నేటి కేంద్ర ప్రభుత్వం, ఆ రీతిలో వ్యవహరించటం లేదు. ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వం కేంద్రం బలంగా, రాష్ట్రాలు బలహీనంగా ఉండాలన్నట్టు వ్యవహరిస్తోంది. ఇది ఫెడరల్ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే, అనారోగ్యమైన, అప్రజాస్వామిక చర్య. భవిష్యత్తులో అనేక సమస్యలకు దారి తీస్తుంది. ఈ పెడధోరణి ఆశించతగింది కాదు.భారతదేశం రాష్ట్రాల సమాఖ్య అనే విషయం రాజ్యాంగం మొట్టమొదటి పేజీలోనే ఉన్నది. అలాంటప్పుడు రాష్ట్రాల ఉనికి లేకుండా చేస్తాం, రాష్ట్రాలను అణచిపెడతాం అనే కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలు సమంజసం కాదు. మరొక్క విషయం కూడా దృష్టిలో ఉంచుకోవాలి. కేంద్ర ప్రభుత్వ పనితీరు తెలంగాణ రాష్ట్రంతో పోల్చి చూస్తే ఏమంత బాగాలేదు. ఈ విషయాన్ని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం పనితీరుకు, కేంద్రం పనితీరుకు చాలా తేడా ఉన్నది. తలసరి ఆదాయం చూసినా, జీడీపీ చూసినా, ఇంకా ఏవిధంగా చూసినా కేంద్రం చాలా వెనుకబడి ఉన్నది.రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం వెల్లడి చేసిన లెక్కల ప్రకారం జీడీపీలో కేంద్ర ప్రభుత్వ అప్పుల శాతం 58.5. అంటే కేంద్ర ప్రభుత్వం 58.5 మేరకు అప్పులు తీసుకున్నది. ఈ రోజు భారతదేశం చేసిన అప్పు రూ.152లక్షల కోట్లు. రాష్ట్రాలకు ఇచ్చేది మాత్రం 25శాతం మాత్రమే. రాష్ట్రాలకు ఒక నీతి, కేంద్రానికి ఇంకొక నీతి ఉంటుందా? కేంద్రంపైన ఇంకెవరూ ఉండరు కాబట్టి, వాళ్లను అడిగేవారు ఎవరూ లేరు కాబట్టి, ఇష్టమొచ్చినట్లు నిధుల సమీకరణ చేస్తారు. రాష్ట్రాలను మాత్రం తొక్కి పెడతారు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తిని చాలా భయంకరంగా దెబ్బతీస్తున్నది. ఈ విషయంపై శాసనసభలో సమీక్ష జరగాల్సిన అవసరం ఉన్నది.కేంద్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోవడానికి కరోనా కేవలం సాకు మాత్రమే. కరోనా రాకముందే దేశ ఆర్థిక అభివృద్ధి తిరోగమన దిశగా పయనించింది. తెలంగాణ సాధించిన తరహాలో కేంద్రం అభివృద్ధి ఉంటే బాగుండేది. ఏడు సంవత్సరాల కాలంలో దేశం జీడీపీ 124 లక్షల కోట్ల రూపాయల నుంచి 236 లక్షల కోట్లకు పెరిగింది. అదే సమయంలో ప్రతి ఏటా తెలంగాణ లక్షల కోట్ల సంపదను పెంచుకుంటూ పోయింది. భారతదేశ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు 38.7 శాతం ఎక్కువ. కేంద్ర ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాల మూలంగా తెలంగాణకు సమకూరాల్సిన మరో మూడు లక్షల కోట్ల రూపాయల సంపద సమకూరకుండా పోయింది. ఇదిలా వుండగా 2025 సంవత్సరానికల్లా 5 ట్రిలియన్ డాలర్ ఎకానమీ అని భ్రమలు కలిగిస్తున్నది కేంద్రం. అది ఎప్పటికి నేరవేలా లో భగవంతుడికే తెలియాలి. ఇటీవల పార్లమెంటులో కేంద్రం వెలువరించిన లెక్కల ప్రకారం ప్రస్తుతానికి 3.1 ట్రిలియన్ డాలర్ ఎకానమీలోనే ఉన్నాం.భవిష్యత్తులో వాళు చెప్పినట్లుచేరుకోవాలంటేప్రతి సంవత్సరంనిరంతరంగా16శాతంకనీసగ్రోత్ వుండాలి.

## ప్రజల ఆరోగ్యమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



కొడిమ్యాల, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల,మల్యాల మండలానికి చెందిన ఆశా వర్కర్లకు మొబైల్స్, అంగన్వాడీలకు చీరెలు ప్రభుత్వం తరపున చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కరోనా సమయంలో వైద్యులు, ఆశ వర్కర్ల సేవలు మరువలేనిదని అన్నారు.తెలంగాణ రాక ముందు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే పరిస్థితి ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలతో ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.ఆశా వర్కర్లకు ఫోన్లు, అంగన్వాడీలకు చేనేత చీరలు అందించడం జరిగిందని అన్నారు.కరోనా సమయంలో కుటుంబాలను త్యాగం చేసి ఆశా వర్కర్లు అంగన్వాడీలు చేసిన సేవలు మరువలేనివి.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు



జన్నారం రూరల్, మార్చ్ 31, ప్రజాపాలన: రాష్ట్ర అధ్యక్షుడు పి సి సి ఇచ్చిన పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోర్లకుంట ప్రబుదాస్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు, గురువారం మాట్లాడుతూ పెంచిన విద్యుత్, గ్యాస్ ధరలపై .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకదానితో ఒకటి పోటీ పడుతూ అడ్డగోలుగా చార్జీలు పెంచుతూ సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు పగలే చుక్కలు చూపిస్తున్నాయని అయన అన్నారు. గ్యాస్ బండ ప్రజల గుండెల మీద గుదిబండగా తయారైయింగని. రాబోయే రోజుల్లో ప్రజలు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, పెంచిన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు బోర్లకుంట ప్రభుదాస్, సయ్యద్ ఫసీ ఉల్ల, సీనియర్ నాయకులు ఎస్ సుభాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జి మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న,అధికార ప్రతినిధి ఎల్.వెంకటరాజం, ఎంపీటీసీ మమత కరుణాకర్ ,4 పట్టణ అధ్యక్షుడు దుమాల్ల రమేష్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, లావణ్య, మండల ప్రచార కార్యదర్శి ఎండి అజహర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బీనవేని రాజన్న యాదవ్, ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇంద్రయ్య, నందు నాయక్, మండల మైనార్టీ అధ్యక్షుడు వసీం పటేల్, మండల ఉపాధ్యక్షులు గాజుల సత్యం, కార్యదర్శి లకావత్ తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షులు పాపా గౌడ్ సీనియర్ నాయకులు డి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ జాడి రాజేశ్వర్, వార్డ్ మెంబర్ గంగన్న యువజన కాంగ్రెస్ నాయకులు అబ్దుల్, ముజ్జు, ప్రవీణ్ శివ, రేగుంట ప్రదీప్, ఎన్ ఎస్ యు ఐ, నాయకులు అజ్మత్,

## బెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ, ఆధ్వర్యంలో ధర్నా



బెల్లంపల్లి మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పెంచిన డీజిల్ ,పెట్రోల్, గ్యాసు, మరియు విద్యుత్తు చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచినందుకు నిరసనగా, గురువారం నాడు బెల్లంపల్లి లో ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం లోని రైల్వే స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై ఏఐసిసి మరియు టి పిసిసి అధ్యక్షుడు, రేవంత్ రెడ్డి పిలుపుమేరకు, వారం రోజుల కార్యక్రమాల్లో భాగంగా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సురేఖ ప్రేమ్సాగర్ రావు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ ,మహిళా రాష్ట్ర కార్యదర్శి రొడ్డ శారద ,డిసిసి ఉపాధ్యక్షుడు తొంగల మల్లేష్ ,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ , కౌన్సిలర్ గజ్జ రవి ,సీనియర్ నాయకులు డికే, రాజలింగు ,రొడ్డ శ్యామ్ , కటకం సత్తీష్ , ఎనగందుల వెంకటేశ్ , మహేందర్, గాదం శ్రీను, మొండి, రేగంట రాజలింగు, ఏల్పుల రోహిత్, దాసరి రాజలింగు, నారాయణ,జిల్లా మహిళా కార్యదర్శి పద్మ, మహిళా పట్టణ అధ్యక్షురాలు సరోజ ఎలుక ఆకాష్,శంకర్,ఖలీల్,లక్ష్మణ్ సింగ్,ప్రధీప్,రవి,సాయి,చాంద్ పాషా,భరత్,వెంకట్ యాదవ్,చిలుముల సాయి,రాజలింగు,ప్రశాంత్, మధు,మురళి,శ్రీనాథ్,అభి,అజయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధుతో ఆర్థిక అభివృద్ధి పొందుతారు

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత రెడ్డి



వికారాబాద్ బ్యూరో 31 మార్చి ప్రజాపాలన : లబ్ధిదారులు ఆర్థికాభివృద్ధి చెందాలని జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి సూచించారు. గురువారం వికారాబాద్ లో జిల్లాలోని దళితబంధు లబ్ధిదారులకు మంత్రి సబితారెడ్డితో కలిసి యూనిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆనంద్, యాదయ్య, మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిఖిల, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్, వంటగ్యాస్,విద్యుత్,ఆర్టీసీ రవాణా చార్జీలు తక్షణమే తగ్గించాలి



కోరుట్ల, మార్చి 31 ( ప్రజాపాలన ప్రతినిధి ):ఏఐసిసి మరియు టిపిసిసి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సూచనలతో కోరుట్ల మండల, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధిక ధరలు అధిక పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల పట్టణంలో బస్ స్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బైక్ ను త్రాడుతో కట్టి లాగుతూ, గ్యాస్ సిలిండర్, కరెంట్ మోటార్ స్టాటర్ లతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని తెరాస కేసీఆర్ ప్రభుత్వాలు పేద,సామాన్య,మధ్య తరగతి ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నాయని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు తక్కువగా ఉన్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ సిలిండర్ల ధరలను గానీ, వాటిపై పన్నులను తగ్గించడం వదిలేసి, విపరీతంగా ధరలను, పన్నులను పెంచడం అనేది బీజేపీ దృష్టిలో దేశ భక్తి అంటారా ? అని కాంగ్రెస్ నాయకులు విమర్శ అస్త్రాలను సంధించడం జరిగిందిసీఎం కేసీఆర్ తెలంగాణను తన యొక్క ముందు చూపు లేని పాలన విధానాలతో కేసీఆర్ మన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించి, అన్నీ రకాలుగా ప్రజల రక్తాన్ని అధిక ధరలు,అధిక పన్నుల రూపంలో త్రాగుతున్నడు అని వాపోయారు. విద్యుత్ ఛార్జీలను, ఆర్టీసీ బస్సు ఛార్జీలను, మరియు అడ్డగోలుగా విధిస్తున్న సెస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బీజేపీ తెరాస ప్రభుత్వాలు ఒక వైపు అధిక ధరలు అధిక పన్నులు విధిస్తూ, మరో వైపు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ, ప్రభుత్వ భూములను అమ్ముతూ ఇంతా పెద్ద మొత్తంలో డబ్బులు ఏమి చేస్తున్నారో ప్రజలకు వివరణ ఇవ్వాలని, యావత్ భారత జాతి ఈ పాలన దక్షత లేని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను శాశ్వత సమాధి చేయడానికి సిద్దంగా ఉన్నారని తెలపడం జరిగింది.ప్రజలు ఆలోచన చేయాలని, బీజేపీ తెరాస నాయకులను ఎక్కడిక్కడ అడ్డుకొని నిరసన వ్యక్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలకు గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్య నారాయణ,జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, పట్టన ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల కృష్ణా ప్రసాద్,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోగ్రాభి ,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మ్యకల నర్సయ్య, దండావేణి వెంకటేష్, పట్టణ జాయింట్ సెక్రెటరీలు ఎంభేరీ సత్య నారాయణ,రంజిత్ గుప్తా లు, మాజీ సర్పంచ్ మంతెన గంగ నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ రహీమ్,పట్టణ మాజీ అధ్యక్షుడు అక్బర్, కాంగ్రెస్ నాయకులు కొక్కుల వెంకటేష్, వాసం అజయ్, ముహమ్మద్ ముజిబిత్,నజ్జు భాయ్,గడెల అశోక్, రాజేష్, ముహమ్మద్ ఫక్రుద్దిన్, అయుబ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి ముహమ్మద్ నసీర్ లు పాల్గొన్నారు.

## ఉగాది నుండి ఉద్యోగ పర్వదినం ప్రారంభం: జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి : ఉగాది నుండి ప్రభుత్వ ఉద్యోగాల పర్వదినం ప్రారంభమవుతుందని కొత్త సంవత్సరం ఉద్యోగ నామ సంవత్సరం వెలుగొందుతోంది అని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు ఎం కేర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ శిబిరనికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హాల్ టికెట్లు అందజేశారు పెద్ద సంఖ్యలో హాజరైన యువతీ యువకులకు నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించుకునే అవకాశాన్ని సువర్ణవకాశం అని అన్నారు. సమయాన్ని వృధా చేసుకోవద్దని సెల్ ఫోన్లు సరదాకు సంవత్సరంపాటు దూరం పెట్టాలని వారి భవిష్యత్తు ప్రధానంగా తీసుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడితే వారి కుటుంబాన్ని పోషించుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. వాస్తవాన్ని గ్రహించి 80039 ప్రభుత్వ ఉద్యోగాలు ఒకే ఏడాదిలో భర్తీ చేసే సాహసం ఏ పార్టీకి లేదని ఉంటే తెలంగాణలో ప్రభుత్వానికి ఉంటుందని సాధ్యమవుతుందని తెలిపారు. సమయం వచ్చినప్పుడు యువతీ యువకులకు ఎం కె ఆర్ ఫౌండేషన్ తోడ్పాటు అందిస్తుందని ఎల్లప్పుడూ శిక్షణ శిబిరం తోడ్పడుతుందని గతంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో 386 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఈ నియామకం లో 1000 పైగా ఉద్యోగాలు సాధించే దిశగా ప్రోత్సహిస్తోందని వివరించారు ఏప్రిల్ 3 ఉదయం 9 గంటలకు గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించే ప్రవేశ పరీక్షలకు సమయానికి చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మండలపరిషత్ అధ్యక్షులు ఎంపీపీ క్రుపెష్, పౌండేషన్ కార్యదర్శి జర్కొనీ రాజు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, టిఆర్ఎస్వి అధ్యక్షుడు నీట్టు జగదీష్ యాదవ్. రాజ్ కుమార్, శివ కుమార్, టిఆర్ఎస్ యువత పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీని మరింత పటిష్టం చేస్తాం



ఇబ్రహీంపట్నం మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోమండలంలోని ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో మంగళపల్లి పటేల్ గూడలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగా వీరస్వామి గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.మున్సిపాలిటీలో బిజెపి నూతన కార్యవర్గాన్ని జిల్లా బిజెపి కార్యదర్శి పొట్టి రాములు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జి కొత్త అశోక్ గౌడ్ సమక్షంలో నియమించారు.ఆదిభట్ల మున్సిపాలిటీ యువమోర్చా అధ్యక్షుడిగా సోమరాజు వినయ్,మహిళా మోర్చా అధ్యక్షురాలుగా బి.శ్రీదేవి, కిసాన్మోర్చా అధ్యక్షుడిగా పంగ భాస్కర్ రెడ్డి,ఎస్సీ మోర్చ అధ్యక్షుడిగా లింగాల వసంత, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా సభావట్ రమేష్,మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా మహమ్మద్ హాఫిజ్,ఓబీసీ మోర్చ అధ్యక్షుడిగా కొత్త వెంకటేష్ గౌడ్,గీత సెల్ అధ్యక్షుడిగా ఉడుగుల యాదయ్య గౌడ్ నియమించబడ్డారు.ఈ సందర్భంగా కొత్త అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఇస్తానన్న తెరాస పథకాలు నిరుద్యోగ భృతి,దళితులకు 3 ఎకరాలు, మైనార్టీలకు రిజర్వేషన్లు ఏవి కూడ అమలు కాలేదని, మంచి రెడ్డి గెలిచిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి నీట అయిపోయిందని ఎద్దేవా చేశారు. ఫార్మాసిటీ రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని,తమ ప్రభుత్వం వస్తే భూసేకరణ ఆపేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా బిజెపి కార్యదర్శి పొట్టి రాములు మాట్లాడుతూ ఇతర పార్టీలతో టికెట్ లో పొత్తు కేటాయించడంతో పార్టీ బలం తగ్గుతుందని,ఈసారి స్వతహాగా పోటీ చేసి ఇటు మన ప్రాంతంలో, అటు రాష్ట్రంలో కాషాయ జెండా ఎగుర వేద్దామని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, రేషన్ బియ్యం, రాష్ట్రానికి మూడు లక్షల ఇళ్లు ఇంకా అనేక పథకాలు కేంద్రం అందిస్తున్న కానీ,తెరాస ప్రభుత్వం మాత్రం ఎక్కడ కూడా కేంద్రం పేరు గాని, ఫోటో గాని పెట్టకుండా తామే సొంతంగా ఇస్తున్నట్టు ప్రజలను మభ్యపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ పార్టీ ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుని ప్రధానమంత్రిగా, రాష్ట్రపతిగా చేసిందని, మరే ఇతర పార్టీలు కూడా అనగారిన వర్గాలను పట్టించుకోవడం లేదని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఫసాల్ బీమా యోజన,కిసాన్ సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ ఇలాంటి పథకాలు ఏవి కూడా ప్రజలకు చేరకుండా తెరాస అడ్డు పడుతుందాని, ఈసారి రాష్ట్రంలో తమ ప్రభుత్వం వస్తే మొట్టమొదటిగా ఉచిత వైద్యం, ఉచిత విద్య అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యలను వెంటనే స్థానిక ఎమ్మెల్యే పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ లక్ష్మీపతి గౌడ్, ఐటీ సెల్ కన్వీనర్ అశోక్ సీనియర్ నాయకులు యాదయ్యా ప్రభాకర్, శివ,రావుల మహేష్,నరసింహారెడ్డి పాల్గొన్నారు,

## ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ,విద్యుత్ ఛార్జీలకు పెంపునకు నిరసనగా రాయికల్ లో ర్యాలీ ధర్నా



రాయికల్ ,మార్చి 31(ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ ,డీజిల్, వంట గ్యాస్, విద్యుత్ చార్జీలకు నిరసనగా రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ జెండాలు పట్టుకుని వంట గ్యాస్ సిలిండర్లు భుజాలపై పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై నినాదాలు చేస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తూ స్థానిక బస్టాండ్ లో వంటావార్పు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై చార్జీల రూపంలో ధరలు పెంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ,రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పై ధ్వజమెత్తారు. నిత్యవసర వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దుయ్యపట్టారు .విద్యుత్తు చార్జీలు ,వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ గోపి రాజరెడ్డి ,మండల అధ్యక్షుడు కొండూరి రవీందర్రావు, జిల్లా యూత్ సెక్రెటరీ మహిపాల్ రెడ్డి, ఎద్దండి దివాకర్ రెడ్డి మరియు మరియు మండల నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని తాసిల్దార్ కు వినతిపత్రం



బోనకల్, మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి: బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆదేశాలతో బోనకల్ మండలం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ రావూరి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24గంటలు ఉచిత కరెంట్, ఇవ్వకుండా రోజుకు కేవలం 5,6 గంటల మాత్రమే కరెంట్ ఇస్తూ రైతులు పంట చేతికి వచ్చే సమయంలో కరెంట్ కోతలు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతుందని, రైతుకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని 24గంటలు రైతులకు ఉచిత విద్యుత్ కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వీరపనేని అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బోళ్ల బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగయ్య, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కారంగుల మురళీకృష్ణ , దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ్, ఓ బి సి మండల అధ్యక్షులు మరీదు పరశురాముడు, సీనియర్ నాయకులు బంధం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పై అవగాహన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మధిర మార్చి 30 ప్రజా ప్రతినిధి మున్సిపాల్టీ పరిధిలో గురువారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా మాలతీ ఆదేశాల మేరకు జిల్లా మాస్ మీడియా విభాగం ద్వారా వేసవి కాలం, ఎండలు వేడిమి దృష్టిలో వుంచుకొని వడ దెబ్బ గురించి సంపూర్ణ ముగా అవగాహన పరిచే కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు దెందుకూరు పరిధిలో వీధి అరుగు వద్ద వున్న వృద్ధులకు రైతు కూలీ సోదర్లు కు సంపూర్ణ ముగా హెచ్ఎస్ లంకా కొండయ్య బృందం హెల్త్ విజిటర్ బి కౌసెల్య ఆశ వర్కర్లు ఎఎన్ఎమ్ లు మరియు ఇతర పారా మెడికల్ సిబ్బంది ప్రజలకు అవగహన పరుస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం ప్రతి ఒక్క రు తెల్లని ఖద్దరు బట్టలు ధరించాలి అని పొలం పనులుకు వెళ్లే వాళ్ళు ఉదయాన్నే 7గంటలకు వెళ్లి 11గంటలకు తిరిగి రావాలి అని ఎండ నుండీ వచ్చిన వెంటనే చల్లని నీళ్లు త్రాగవద్దు అని కాసేపు నీడ పట్టున ఉండాలి అని, మజ్జిగ నిమ్మ రసం, ఓ ఆర్ యెస్ పాకెట్స్ వాడాలని ముసలి వారు గొడుగులు ధరించాలి అని చెప్పులు వాడాలి అని రంగు సిల్క్ బట్టలు వాడ వద్దు అని పలు విషయాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం పిహెచ్సి వైద్యులు డా శశిధర్ సూచనలు మేరకు సెక్టర్ వారిగా ఆయా గ్రామ పట్టణ పరిధి లో పారా మెడికల్ బృందం ఏర్పాటు చేసి వడ దెబ్బపై అవగాహన చేస్తున్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరికి కావలిసిన వారికీ ఓఆర్ యస్ పాకెట్స్ పంపిణీ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా సెక్టర్ మరియు పిహెచ్సి సూపర్ వైజర్స్ పిహెచ్ఎన్ గోలి రమాదేవి హెచ్ఈఒ ఎస్ గోవింద్ హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ కొండయ్య హెచ్ఎస్ కౌ సల్య ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు ఆశ లు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా ఉపాధికల్పన అధికారి



వికారాబాద్ బ్యూరో 31 మార్చి ప్రజాపాలన : వికారాబాదు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారము , వికారాబాదు జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో సపోర్టివ్ సర్వీసులను అందించడానికి ఎంప్యానలింగ్ కొరకు రిజిస్టరయిన, అర్హులైన ఔట్సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవని జిల్లా ఉపాధి కల్పన అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండరు ఫారాలను ఏప్రిల్, 1 నుండి ఏప్రిల్, 8 వరకు జిల్లా ఉపాధి కల్పనా కేంద్రము ప్రభుత్వ ఐటిఐ, సుభాష్ నగర్ , వికారాబాద్ నందు కార్యాలయ వేళలలో పొందవచ్చున్నారు. నింపిన టెండరు ఫారములను ఏప్రిల్, 11 వ తేదీ వరకు మధ్యాహ్నము 03.00 గంటల లోపు దాఖలు చేయవచ్చుని అయన తెలిపారు. ఇతర వివరములకు జిల్లా ఉపాధి కల్పనా అధికారి, జిల్లా ఉపాధి కల్పనా కేంద్రము,??? వికారాబాదు కార్యాలయములో సంప్రదించాలన్నారు.

## చలో ఆర్మూర్ బిసిల రాజ్యాధికార సంకల్ప సభ



ఇబ్రహీంపట్నం, మార్చి31( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వర్షకొండ గ్రామంలో బస్టాండ్ వద్ద ఉన్న పూలే విగ్రహం దగ్గర బిసిల రాజ్యాధికార సంకల్ప పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఆదివారం రోజున ఆర్మూర్ లో జరిగే బహిరంగ సభకు బాహుజన సోదర సోదరీమణులు కదలిరావాలని ముఖ్య అతిథిగా గౌరవ శ్రీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ విఆర్ఎస్ రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ విశిష్ట అతిథి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మంద ప్రభాకర్ గారు పాల్గొంటారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బాహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు బత్తుల లక్ష్మణ్.గుజ్జరి ప్రకాష్. నియోజకవర్గ అధ్యక్షుడు గోరుమంతుల సురేందర్. బొబిల్లి కిషోర్. రజక సంఘం యువ నాయకుడు మీ రాజశేఖర్. దిలీప్. నవీన్.నమితాబాద్ శ్రీనివాస్. తాండ్ర గంగాధర్. తాండ్ర బద్రి,కార్యకర్తలు బాహుజన నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలపై కాంగ్రెస్ నాయకులు ధర్నా...



బీరుపూర్/ సారంగాపూర్, మర్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ సారంగాపూర్ మండలాల్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై కాంగ్రెస్ నాయకులు నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలపై సామాన్య ప్రజలపై విపరీతమైన భారం పడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మ వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు గుడిసె జితేందర్ పొల్సాని నవీన్ పాత రమేష్ చేరిపూరి సుభాష్ బైరవేని సత్తయ్య బదినపల్లి శంకర్ నారపాక కమలాకర్ జోగిరెడ్డి సారంగాపూర్ కొండ్ర రాంచందర్ రెడ్డి బొడ్డుపల్లి రాజన్న ఆకుల రాజిరెడ్డి మానాల వెంకటరమణ ఇబ్రహీం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబు గౌండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## పెంచిన ధరలను తగ్గించకపోతే మోడీ, కేడి ప్రభుత్వాలను ప్రజలు పాతాళంలోకి తొక్కడం ఖాయం: కాంగ్రెస్ పార్టీ యువనాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి :పెంచిన పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మల్ రెడ్డి రంగారెడ్డి సూచన మేరకు ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా లో గురువారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టి, ధరలను తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది..ఈ సందర్భంగా సిలిండర్ లకు దండలు వేసి, డప్పులు మోగిస్తూ మోడీ, కేసీఆర్ పాలన మాకొద్దంటూ వినూత్న రీతిలో నిరసన తెలపడం జరిగింది..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువనాయకులు లిచిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి ధరలు తగ్గిస్తూ, తీరా ఎన్నికల అనంతరం ధరలు పెంచుతూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని, మోడీ కేవలం మాయమాటలు చెప్తూ పబ్బం గడుపుతున్నారని, పేద ప్రజల నడ్డి విరిచేలా పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేసారు...కరోనా కష్టకాలంలో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచి ప్రజలను తీవ్ర కష్టాల్లోకి నెట్టిందని, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు దోచిపెడుతూ బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల కుటుంబాలను నష్టాల్లోకి నెట్టిందని, పెంచిన ధరలతో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని, అదేవిధంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజానీకం పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయిందని, పెంచిన ధరలను తగ్గించేంత వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజానీకానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసారు... ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథరెడ్డి ...పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి..జిల్లా అధికార ప్రతినిధి కొండ్రు ప్రవీణ్ తో పాటు కౌన్సిలర్స్ పంది శంకర్,ఆకుల మమతా నందు..సుల్తాన్ బేగం,నరాల విశాల సాగర్ మరియు సీనియర్ నాయకులు తాళ్ల బాల శివుడు గౌడ్, మంకాలా కరుణాకర్, యాదగిరి, రాజశేఖర్ రెడ్డి ..సొప్పరి రవికుమార్ గౌన్..ఫిరోజ్ మరియు యువజన కాంగ్రెస్నాయకులుసంజు ,నవనీత్,జైహింద్,నందు,వరుణ్,నిఖిల్,రవినాయిబ్రాహ్మణ,శ్రీనివాస్,పారిజాత ,సుజాత,అండాలు తో పాటు యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ కరెంటు పెంచిన ధరలకు నిరసన

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్**



వెల్గటూర్, మార్చ్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న పెట్రోల్, డీజిల్ గ్యాస్, కరెంట్ ధరలకు నిరసనగా వెల్గటూర్ మండల కేంద్రంలో రాయపట్నం కరీంనగర్ రహదారిపై అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అద్వర్యంలో వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా ,రాస్తారోకో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతూ విద్యుత్ చార్జీలు,వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై అధిక భారం మోపడం చాలా భాదాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలు,వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని అయన డిమాండ్ చేశారు.లేనిపక్షములో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజల పక్షాన పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,వెల్గటూర్ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,ఎం.పి.టి.సి రంగు తిరుపతి,ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ్,మేకల సంతోష్ ,సత్యనారాయణరావు, పూదరి రమేష్ ,మెరుగు నరేష్ గండ్ర శ్రీకాంత్ రావు, మాజీ సహకార సంఘం ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి,సింగతి వెంకటస్వామి, పోలోజు శ్రీనివాస్, మన్నె జితేందర్, గుమ్మల వెంకటేష్,కస్తూరి తిరుమలేష్,జూపాక ప్రవీణ్,గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్,నల్ల తిరుపతి, వెలగందుల సంతోష్,ద్యావనపల్లి శ్రీనివాస్,గుండాటి వెంకన్న,రాజయ్య, కొత్త హరీష్,పంజల నారాయణ,వేల్పుల రవి,గంగయ్య,బరుపతి జనార్ధన్, మేకల పోచయ్య,శ్రావణ్, అనుమల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, పవన్,శ్రీనివాస్,సింగం పుల్లయ్య, శ్రీనివాస్,రామన్న,తిప్పయ్య,గొల్ల ప్రకాష్, శ్రీనివాస్, శంకరయ్య,తిరుపతి, శ్యామ్,నాగరాజు,పోచమల్లు,నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే బుద్ధిచెప్పాలి..

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్..**



తల్లాడ, మార్చి 31 (ప్రజా పాలన న్యూస్): దేశంలో, రాష్ట్రంలో విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ పెంపుకు నిరసనగామండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ రావు పిలుపుమేరకు తల్లాడలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. అనంతరం కాపా సుధాకర్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. అనంతరం విద్యుత్ ఏడీఈకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గులరఘుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎర్రి కృష్ణారావు, ఎస్టి సెల్ అధ్యక్షుడు భూక్య అంజయ్య, చిత్తలూరు రమేష్, కోసూరి వెంకటేశ్వరరావు, కాపా శ్రీనివాసరావు, కాపా మహేష్, వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్వా రోశయ్య, అమర్లపూడి కృష్ణ, పాల్గొన్నారు.

## మంత్రి తలసాని చొరవతో గంగుబాయి బస్తీ సమస్యల పరిష్కారం : మాజీ కార్పొరేటర్ శేషుకుమారి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :ఎప్పట్నుంచో చెత్త పేరుకుపోవడం తో బస్తి లో పాములు,దోమల సమస్య తో ఇబ్బందులకు గురవుతున్నామని గంగుబాయి బస్తీ వాసులు బుధవారం మాజీ కార్పొరేటర్ శేషు కుమారి కి తెలియచేయడం తో బస్తీలో పర్యటించిన తరువాత ఆమె బస్తి నాయకులతో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని కలిసి సమస్యను వివరించారు.స్పందించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏ ఎం హెచ్ వో భార్గవ నారాయణ,డిప్యూటీ కమిషనర్ వంశీ తో ఫోన్లో మాట్లాడి బస్తీలో పర్యటించి వెంటనే సమస్య ను పరిష్కరించాలని సూచించారు.స్పందించిన అధికారులు గురువారం గంగు భాయి బస్తీలో మాజీ కార్పొరేటర్ శేషు కుమారితో,బస్తి నాయకులతో కలిసి పరిశీలించారు.వెంటనే చెత్త కుప్పలు,ఎండిన పెద్ద ఎత్తున ఉన్న కొమ్మలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.మాజీ కార్పొరేటర్ శేషు కుమారి , ఎ ఎం హెచ్ వో భార్గవ నారాయణ బస్తి నాయకులు బాబురావు,స్వామి,శ్రీశైలం, దాలవత్ నవీన్,తెరాస నేతలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



ఇబ్రహీంపట్నం, మార్చి 31( ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని మూలరాంపూర్ గ్రామ పంచాయతీ వద్ద పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ లపై జరిగే సాంఘిక దురాచారాలు అసమానతలు అంటరానితనం అస్పృశ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమంలో తహశీల్దార్ మాహేశ్వర్ మాట్లాడుతూ అందరూ సమానమే అని కుల విబేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని అలాగే ఈ పౌర హక్కుల దినోత్సవం ఎందుకు నిర్వహిస్తారు నిర్వహించడానికి గల ముఖ్య ఉద్దేశ్యం ఏమిటని చాలా వివరంగా గ్రామస్థులకు వివరించారు. అలాగే గ్రామంలో గల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.తహశీల్దార్ మాహేశ్వర్. సర్పంచ్ సుంచు సంతోష్. ఆర్ ఐ భూమేష్. పంచాయతీ కార్యదర్శి వీఆర్వో రాజయ్య ,మురళి , అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ నందించి రైతుల పంటలను కాపాడాలి..

**బీజేపీ మండల అధ్యక్షులు వెంకటరామారావు..**



తల్లాడ, మార్చి 31 (ప్రజాపాలన న్యూస్): రైతులకు సక్రమంగా విద్యుత్ ను అందించి వారి పంటలను కాపాడాలని బీజేపీ మండల అధ్యక్షులు అపతి వెంకటరామారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పంటలకు నిరంతర విద్యుత్ ను సరఫరా చేస్తామని చెప్పి ప్రస్తుతం విపరీతంగా కోతలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ ను అందించకపోగా విపరీతంగా ఛార్జీలు పెంచి రైతుల అప్పుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, కృష్ణారావు, నాగేశ్వర రావు, పాల్గొన్నారు.

## భవిష్యత్ అంతా ఆంగ్లభాషదే భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం అమలులో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరికీ ఆంగ్లభాషా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా మధిర మండలంలోని మధిర హరిజనవాడ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఆంగ్ల మాధ్యమ శిక్షణ తరగతులకు భరత్ విద్యాసంస్థల అధినేత శ్రీ శీలం వెంకట రెడ్డి విచ్చేసి ఆంగ్ల భాషలోనే మెలకువలను శిక్షకులకు నేర్పించారు. భవిష్యత్ అంతా ఆంగ్లభాషదే కావున ప్రతి ఒక్కరూ ఆంగ్ల భాషపై మక్కువ పెంచుకున్నట్లయితే సులువుగా ఆంగ్ల భాష విద్యార్థులకు అందించవచ్చని సూచించారు. అనంతరం కోర్స్ డైరెక్టర్ మధిర మండల విద్యాశాఖ అధికారులు శ్రీ వై ప్రభాకర్ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాల్లో తీరిక లేకుండా ఉన్నటువంటి వెంకటరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం సమయాన్ని కేటాయించడమే కాక ఆంగ్ల భాషలోని మెళకువ లను అందించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరిజనవాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని విజయశ్రీతో పాటు గణిత బోధన మెంటార్స్ ఏ వి ఆర్, సుధాకర్, గందూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల కాలనీలో సమస్యలపై తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధిమున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు క్రైస్తవుల కాలనీలో కలిసి మా సమస్యలపై సమాదుల స్థలం కొరకు మదిరలోని మరణించిన తర్వాత సమాధి చేయుట కొరకు క్రైస్తవులకు కాలనీ వాసులకు ఇబ్బందికరంగా మారిందని తక్షణమే ప్రభుత్వం సమాధులు కొరకు భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. మధిర నియోజక వర్గ జనరల్ సెక్రటరీ న రెవ.డా!! %ఇ%.జోసఫ్ జయ కుమార్ అధ్యక్షతన %ఐవీపీూా% అధ్యక్షుడు ఈ. యేసురత్నం కార్యదర్శి కె. యెహను ,ఉపాధ్యక్ష్యులు పి.డేవిడ్ రాజు , %చీ%.జాషువా కలిసి తాసిల్దార్ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ఉన్నత విద్య

ఫెయిల్ అయిన ఇబ్రహీం పాత బస్టాండ్‌లో పాన్ షాపు పెట్టుకున్నాడు. ఉప్పులంచ శంకర్, దాసరి రామస్వామి హైదరాబాద్ చేరి ఆప్కోలో ఉద్యోగం సంపాదించి చదువులు కొనసాగించారు. కొందరు జగిత్యాలలోనే ఉన్న టీచర్ ట్రైనింగ్ సెంటర్‌లో చేరి చదువుకున్నారు. కొందరికి పోస్టాఫీసులో ఉద్యోగాలు వచ్చాయి. నాకెందుకు రాలేదని దిగులు కలిగింది. మిత్రులతో అనేకవిధాలుగా చర్చలు చేసిన తర్వాత దరకాస్తు చేసేనాటికి వారు అడిగిన వయస్సు చాలలేదు అని తేలింది. అలా రెండుసార్లు వయస్సు చాలక పోస్టాఫీసులో ఉద్యోగం రాకపోవడంవల్ల జీవితం మొత్తం మారిపోయింది. ఆశలు నిరాశలయ్యాయి. ఆ సమయంలో గ్రంథాలయంలో త్రిపురనేని గోపీచంద్ రాసిన 'అసమర్థుని జీవయాత్ర' నవల చదవడం తటస్థించింది. అది మరింత నిరాశను కలగజేసింది. ఒకవైపు సమీపంలో ఊటూరి చిన్న మల్లయ్య బావిలో పడి చనిపోతున్న సంఘటనలు. మరోవైపు అసమర్థుడి జీవయాత్రలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన. మా బతుకులకు నిరుద్యోగం, నిరాశలు ఆత్మహత్యలే పరిష్కారమా! అని బాగా డిప్రెషన్‌కు గురయ్యాను. ఆ డిప్రెషన్‌నుంచి బయట పడడానికి సమయం తీసుకుంది. ఆర్.ఎస్.ఎస్. శాఖ నిర్వహణ పదిమందితో కలిసి తిరగడం, ఇతరులతో చర్చల్లో పైచేయిగా ఉండడం వంటి వాటి ద్వారా ఆత్మవిశ్వాసం పెంచుకొని నిలదొక్కుకోగలిగాను. అలాంటి నవల రాసిన రచయితపై చాలా కోపం వచ్చింది. జీవితం గెలుచుకోవడానికి ఆశను కల్పించాలి, జీవితంపట్ల విశ్వాసం కలిగించాలి తప్ప నిరాశను కాదు. ఆ రచయితను క్షమించలేకపోయాను. అస్థిత్వవాదం దృక్పథంతో ఇలాంటి రచనలు చేస్తారట. ఎవరి జీవితం గురించి రాస్తున్నారో వారికి జీవితంపట్ల, జీవితం గెలుచుకోవటంపట్ల ఆశ, విశ్వాసం కలిగించని రచనలు ఎవరికోసం? అవి నీచమైన రచనలు. తర్వాతి కాలంలో ఈ విషయంపై విస్తృతంగా ప్రసంగాలు చేశాను. 'కథలబడి' గురించి రాసిన పుస్తకాల్లో గెలుచుకోవాల్సిన, గెలుచుకోగలిగే జీవితాల గురించి ఎలా రాయాలో, ఎందుకు రాయాలో వివరించాను. గోపీచంద్ తప్పేమిటో వివరించాను.

చెన్న అనంతం, పి. జయప్రకాష్, ప్రభాకర్‌రావు డిగ్రీతోపాటు పీజీ కూడా చేసి లెక్చరర్లయ్యారు. చెన్న అనంతం కరీంనగర్ డిగ్రీ, పీజి కళాశాల ప్రిన్సిపల్‌గా రిటైర్డ్ అయ్యారు. పి. జయప్రకాష్ ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ అయి వైస్ ఛాన్స్‌లర్ అవకాశాన్ని నిరాకరించి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ అయ్యాడు.

కాగా భీమినాతి ప్రభాకర్ అయిదువేల రూపాయలు డొనేషన్ కట్టి వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో మెడిసిన్‌లో చేరగలిగి వున్నా చేరలేకపోవడం. ఖచ్చితంగా చేరాలని కౌన్సిలింగ్ చేసి చెప్పేవారు లేకపోవడం వల్ల డిగ్రీతో ఆగిపోవడం. ఆనాటి పరిస్థితి. డిగ్రీ తర్వాత మధ్యప్రదేశ్‌లోని విదిష, సాగర్‌లలో ఎమ్మెస్సీలో చేరి అక్కడి తిండి, వాతావరణం ఇష్టపడక వాపసు రావడం. తద్వారా లెక్చరర్ కాగలిగే అవకాశాలు కోల్పోవడం జరిగింది. పోచంపాడు కెనాల్స్ కాంట్రాక్టర్‌గా కొంతకాలం పనిచేశాడు. తర్వాత ఆర్టీసీలో క్లర్కుగా చేరి సూపరింటెండెంట్‌గా రిటైర్డ్ అయ్యాడు. 18 వందల రూపాయలు పెన్షన్ తీసుకుంటున్నాడు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మార్చి 31:వికారాబాద్ జిల్లా... కొడ0గల్లో పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎండీ.యూసుఫ్, నయీ0, ఆనంద్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, కౌన్సిలర్ శంకర్నాయక్, ఆసిఫ్ ఖాన్, అంబయ్య గౌడ్, దత్తు, రాము, రమేశ్, రాజునాయక్, తార్య నాయక్ పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం



మధిరమార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీలో గురువారం కౌన్సిల్ తీర్మానం సమావేశంలో చైర్ పర్సన్ లత అధ్యక్షతన పలు సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టారు అందులో భాగంగా పండించిన రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందే మధిర మున్సిపాలిటీలో కూడా రైతులు ఉన్నారు ఎజెండాలో పెట్టిన అంశాలను యధా విధిగా అమలు చేయాలి నిజమైన చిరు వ్యాపారులకు న్యాయం చేస్తాం నిజమైన చిరు వ్యాపారులకు టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అవసరమైతే ప్రైవేటు స్థలాన్ని లీజుకు తీసుకొని చిరు వ్యాపారుల జీవనోపాధి కోసం కేటాయించాలి దీనికోసం మాలాంటి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలిమధిర మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ మల్లాది వాసు అనంతరం వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అనేక సంవత్సరాలుగా ఉంటూ జీవనాధారంఆధారంగా బతుకుతూ ఉన్న బడ్డీ కొట్టు తొలగించటం మేము వ్యతిరేకం వారికి ఉండే ప్లేస్ లోనే వారి బతుకులు చూసుకుంటూ ఉన్నారని వారిని ఖాళీ చేస్తే అఖిలపక్షం ఆధ్వర్యంలో వారికి అండగా ఉంటామని తెలిపారు అనంతరం వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వరరావు వంకాయలపాటి బాబు నాగేశ్వరావు మాట్లాడుతూ సమావేశం తీర్మానం లో చిరు వ్యాపారస్తులకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు అనంతరం కౌన్సిల్ తీర్మానంలో సమస్యలపై బై కాట్ చేస్తూ విపక్షం కౌన్సిలర్ సమాజంలో పోడియం దగ్గరికి నిరసన తెలిపారు.

తెలిపిన కౌన్సిలర్లు కట్టా గాంధీ వెంకటేశ్వరరావు కోన దాని కుమార్ వంకాయలపాటి నాగేశ్వరావు కౌన్సిలర్ బైక్ కట్ చేశారు అనంతరం ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో విపక్ష నాయకులు మాట్లాడుతూ వ్యాపారస్తులు వారు గత నలభై సంవత్సరాల నుంచి జీవనాధారంగా బతుకుతూ వారికి మేము ఎప్పుడు అండగా ఉంటూ వారి సమస్యలపై మేము దేనికైనా సై అంటూ చిరు వ్యాపారస్తులకు మనో ధైర్యం చెపుతూ చిరు వ్యాపారస్తులకు శాశ్వత పరిష్కారం చేయాలని నినాదాలు చేస్తూ వారిని ఇబ్బంది పెట్టొద్దని అధికార పార్టీకి చిరు వ్యాపారస్తుడు తరఫున కోరుకుంటున్నాం అనంతరం టిఆర్ఎస్ నాయకుల నుండి చైర్మన్ హామీ ఇస్తూ అఖిలపక్షం నాయకులు విరమించుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెలుగుదేశం కాంగ్రెస్ నాయకులు అనంతరం పలుతీర్మానాలపై సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రజా ప్రతినిధి అధికారులు నరేష్ రెడ్డి కమిషనర్ రమాదేవి టౌన్ ప్లాన్ అధికారి పాల్గొన్నారు

## యాసంగి ధాన్యాన్ని కేంద్రం కొనాల్సిందే: మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు మున్సిపాలిటీ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత , మున్సిపల్ కమిషనర్ రమాదేవి .రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మధిర మున్సిపాలిటీ నందు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చిరువ్యాపారస్తులు కౌన్సిల్ తీర్మానంలో కౌన్సిలర్ అడిగిన సమాధానం మాట్లాడుతూ చిరు వ్యాపారాలు అండగా మన అందరూ అండగా ఉండాలని అని వారికి శాశ్వత పరిష్కారం కొరకు అందరూ కలిసి రావాలని వారికి ఎటువంట ఇబ్బంది లేదని రోజు వారి జీవనాధారం చేసుకునే చిరు వ్యాపారస్తులకు మున్సిపాలిటీ తరఫున పాలకవర్గం తరఫున అండగా ఉంటుందని వారి ధైర్యం ఉండాలని వారి ఆనందం ఉండాలని అతి త్వరలోనే ఈ సమస్యకి పరిష్కారం అవుతుందని మీరు ఆనందంగా ఉండాలని మీకు మేమ్ను ఎప్పుడూ అపోలో నమ్మొద్దని దళారులను నమ్మొద్దు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్, కోతలు లేకుండా ఇవ్వాలి: రైతులకు అండగా బీజేపీ



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు బీజేపీ పట్టణ కమిటీ అధ్యర్యంలో, తహసీల్దార్ గారికి మెమోరాండం ఇవ్వటం జరిగింది,తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24గంటలు ఉచిత కరెంట్, ఇవ్వకుండా రోజుకు కేవలం 5,6, గంటల కరెంట్, మాత్రమే ఇస్తూ రైతులు,పంట చేతికి వచ్చే సమయంలో, కరెంట్ కోతలు పెట్టి, రైతులను ఇబ్బంది పెడుతుంది, రైతుకు నాణ్యమైన ఇద్యుత్, 24గంటలు ఉచితంగా ఇవ్వాలని డిమేండ్ చేస్తూ,బీజేపీ పట్టణ కమిటీ అధ్యర్యంలో స్థానిక తహసీల్దార్ గార్కి మెమోరాండం ఇవ్వటం జరిగింది,24గంటలు రైతులకు ఉచిత ఇద్యుత్ కోసం బీజేపీ నిరంత్రం పోరాటం చేస్తుంది, ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, మండలం ఇంచార్జ్, రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు,బీజేపీ సీనియర్ నాయకులు,%ణజఅ% సోమేశ్వరావు, కనపర్తి ప్రకాష్,పట్టణ ప్రధాన కార్యదర్శులు, పగడాల నాగేంద్రబాబు, బియ్యవరపు రామకృష్ణ, ఉపాధ్యక్షులు, మాదిరాజ్ సాయిరాం, మైనారిటీ మోర్చా, అధ్యక్షులు గౌస్, నంద్రు పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్ కోహిల్ సింగ్ బ్రాండ్ అంబాసిడర్గా నియమించినందుకు మున్సిపల్ సమావేశాన్ని వాకౌట్ చేసిన బీజేపీ కౌన్సిలర్



ఇబ్రహీంపట్నం మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుండి వాకౌట్ చేసిన బీజేపీ కౌన్సిలర్స్ ముత్యాల భాస్కర్ గారు మరియు నాయని సత్యనారాయణ గారు. ఇబ్రహీంపట్నం పురపాలక సంఘములో జరుగుతున్న యెనో కుంభకోణల మీద ప్రశ్నించిన బీజేపీ కౌన్సిలర్స్ మరియు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బ్రాండ్ అంబాసిడర్ గా గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ కోయిల్ సింగ్ ని ఎంపిక చేయడానికి తీర్మానం ప్రవేశ పెట్టగా దానిని వెతిరేకించిన బీజేపీ కౌన్సిలర్స్. గురునానక్ వైస్ చైర్మన్ కోయిల్ సింగ్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటికి చేసిన సేవలు ఏమిటాని ప్రశ్నించారు. అలా ఇబ్రహీంపట్నం బ్రాండ్ అంబాసిడర్ చేయాలి అనుకుంటే ఎంతో మందికి సేవలు అందించిన డాక్టర్ అబ్బయ్య లేదా అంధులకు సేవలు అందిస్తున్న స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ జ్యోతి ని లేదా మాతా పీత సేవ సాధనం భాస్కర్ రావు సార్ ని కానీ ఇంకా ప్రజలకు సేవలు అందించిన ఇంకా ఎంతో మంది సంఘ సేవకులు ఉన్నారు.కావున ఇలాటి వారిని ఎంపిక చేయాలని బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్స్ డిమాండ్ చేశారు. ఇకనైనా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పైన కలెక్టర్ దృష్టి సారించాలని బీజేపీ కౌన్సిలర్స్ ముత్యాల. భాస్కర్ మరియు నాయిని .సత్యనారాయణ కోరుకుంటున్నారు.

## పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా



మేడిపల్లి, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ఆదేశాల మేరకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్లో నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల శివా రెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, కంది ఆగి రెడ్డి, మందముల్ల పరమేశ్వర్ రెడ్డి, బొరంపేట కృష్ణ, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, ఎండి తౌఫిక్, తెలకల మోహన్ రెడ్డి, తడవబోయిన గిరిబాబు, జలీల్ పాషా, మరియు డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,కాలేరు జై నవీన్, బకారం లక్ష్మణ్, కొంపల్లి బలరాజ్, వసునూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్, కిషోర్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉమ ,అమరేశ్వరి ,సుశీల ,లూకాస్ ,సురేష్ ,అలీం ,తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ అంతా ఆంగ్లభాషదే: భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం అమలులో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరికీ ఆంగ్లభాషా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా మధిర మండలంలోని మధిర హరిజనవాడ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఆంగ్ల మాధ్యమ శిక్షణ తరగతులకు భరత్ విద్యాసంస్థల అధినేత శ్రీ శీలం వెంకట రెడ్డి విచ్చేసి ఆంగ్ల భాషలోనే మెలకువలను శిక్షకులకు నేర్పించారు. భవిష్యత్ అంతా ఆంగ్లభాషదే కావున ప్రతి ఒక్కరూ ఆంగ్ల భాషపై మక్కువ పెంచుకున్నట్లయితే సులువుగా ఆంగ్ల భాష విద్యార్థులకు అందించవచ్చని సూచించారు. అనంతరం కోర్స్ డైరెక్టర్ మధిర మండల విద్యాశాఖ అధికారులు శ్రీ వై ప్రభాకర్ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాల్లో తీరిక లేకుండా ఉన్నటువంటి వెంకటరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం సమయాన్ని కేటాయించడమే కాక ఆంగ్ల భాషలోని మెళకువ లను అందించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరిజనవాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని విజయశ్రీతో పాటు గణిత బోధన మెంటార్స్ ఏ వి ఆర్, సుధాకర్, గండూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిల్లీలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ బృందం పర్యటన



హైదరాబాద్ 31 మార్చి ప్రజాపాలన: డిల్లీ పర్యటన లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు మహిళా కోఆర్డినేటర్ నీలం పద్మ. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టడి సౌద ను తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితా రావు మరియు భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి డిల్లీ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన వివిధ ఆందోళన కార్యక్రమాలను అడిగితెలుసుకున్నారు. అధిష్టానం ఆదేశాలమేరకు ఎలాంటి కార్యక్రమాలైన చేపట్టడానికి ముందు ఉండాలని సూచించినట్లు తెలిపారు..

## గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యావసర సరుకుల మీద దేశం వ్యాప్తంగా నిరసన




ఇబ్రహీంపట్నం మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై రైతులపై చేస్తున్న అరాచకాలను పెంచుతున్న గ్యాస్ డిజిల్ పెట్రోల్ నిత్యావసర సరుకులు మరియు రోజు రోజుకి పెరుగుతున్న కరెంటు బిల్లుల గురించి రోడ్డుపైన కాంగ్రెస్ పార్టీ తరఫున ధర్నా చేయడం జరిగింది పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని అలాగే రైతులు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటిస్తు రైతులకు న్యాయం చేయాలని గ్యాస్ ధరలు తగ్గించాలని పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ప్రజలకు న్యాయం జరగాలని కోరుకుంటూ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా లో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ గారి ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ కొత్త కుర్మా శివ కుమార్ గారు కౌన్సిలర్ లు బొక్క రవీందర్ రెడ్డి కాకుమాను సునీల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెతరి దర్శన్ కుంట గోపాల్ రెడ్డి నారినిశేఖర్ గౌడ్ బొక్కగౌతమ్ రెడ్డి రాజు గౌడ్ కాకుమానుచిన్న యా వెంకట్ రెడ్డి వాసు అంజయ్య యాదవ్ మాజీ సర్పంచ్ శంకరయ్య గౌడ్ కొత్త కుర్మా కుమార్ అర్జున్ సునీల్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు' ముహూర్తం ఖరారు




రవితేజ వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్దకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే ఖిలాడి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. త్వరలోనే రామారావు ఆన్ డ్యూటీ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాడు. మరో వైపు ఈయన నటిస్తున్న ధమాకా సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. మరో వైపు చిరంజీవితో కలిసి వాల్తేరు వీరన్న సినిమాలో బాబీ దర్శకత్వంలో నటిస్తున్నాడు.ఇన్ని సినిమాలు కాకుండా రాక్షసుడు అనే సినిమాను కూడా ఇప్పటికే ప్రారంభించాడు. ఈ ఏడాది రవితేజ సినిమాల జాతర కంటిన్యూ అన్నట్లుగా మరో సినిమాను మొదలు పెట్టేందుకు రవితేజ సిద్ధం అయ్యాడు. ఆమద్య రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో 'టైగర్ నాగేశ్వరరావు' అనే సినిమా ను ప్రకటించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా ఈ సినిమా అనుకున్నా కొన్ని కారణాల వల్ల రవితేజ వద్దకు వచ్చింది.రవితేజ ఖచ్చితంగా టైగర్ నాగేశ్వరరావు పాత్రకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తాడని ప్రతి ఒక్కరు నమ్మకంగా ఉన్నారు. ఈ సమయంలో రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి ఆయన అభిమానుల్లో ఆనందాన్ని నింపింది. ఏప్రిల్ 2వ తారీకున ఈ సినిమా ముహూర్తం ను ఖరారు చేయడం జరిగింది. అంతే కాకుండా ఆ రోజు రవితేజ టైగర్ నాగేశ్వరరావు లుక్ ను కూడా రివీల్ చేస్తారట.టైగర్ నాగేశ్వరరావు ఒక గజ దొంగగా పేరు మోశాడు. ఆయన ఎంతో మందికి సాయం చేయడం తో పాటు ఎన్నో దొంగతనాల కేసుల్లో దోషిగా ఉన్నాడు. ఆయన పోలీసులకు అప్పట్లో చుక్కలు చూపించాడు అనేది టాక్. ఆయన దొంగతనాల వెనుక ఒక మంచి ఉద్దేశ్యం ఉండేది అంటూ కథలు కథలుగా చెప్పుకుంటూ ఉంటారు. అసలు విషయం ఏంటి అనేది తెలియదు.రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మించబోతున్న ఈ సినిమా లో టైగర్ నాగేశ్వరరావు జీవిత చరిత్రను కాస్త కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా రవితేజ ఇమేజ్ కు తగ్గట్లుగా తెరకెక్కించబోతున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. ఏప్రిల్ 2న సినిమా షూటింగ్ ప్రారంభం అంటూ ప్రకటించేందుకు షేర్ చేసిన పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. తాళం పగులకొట్టి.. దానికి రక్తం ఉండటంతో కాస్త ఎక్కువ ఆసక్తిని కలిగేలా చేస్తుంది అనడంలో సందేహం లేదు. టైగర్ నాగేశ్వరరావు గా రవితేజ లుక్ ఎలా ఉండబోతుంది అనేది ప్రతి ఒక్కరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## "విక్రాంత్ రోణ" కోసం ఇద్దరు లెజెండరీ యాక్టర్స్!




శాండల్‌వుడ్ స్టార్ హీరో కిచ్చా సుదీప్ హీరోగా విక్రాంత్ రోణ అనే మాగ్నమ్ ఓపస్‌తో తన అభిమానులను మరియు ప్రేక్షకులను అలరించడానికి వస్తున్నాడు. అనూప్ భండారి దర్శకత్వం వహించిన ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నిరూప్ భండారి, నీతా అశోక్ మరియు జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 2, 2022న ఉదయం 09:55 గంటలకు లాంచ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పుడు, మేకర్స్ మెగా అప్‌డేట్‌తో ముందుకు వచ్చారు. విక్రాంత్ రోనా తెలుగు టీజర్‌ను మెగాస్టార్ చిరంజీవి ఆవిష్కరించనున్నట్లు వారు ప్రకటించారు. కాగా, మలయాళ వెర్షన్‌ను మోహన్‌లాల్ రిలీజ్ చేయనున్నారు. షాలిని ఆర్ట్స్ బ్యానర్‌పై జాక్ మంజునాథ్, షాలిని మంజునాథ్ నిర్మిస్తున్న ఈ సినిమా కన్నడ, తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో కూడా థియేటర్లలో విడుదలవుతోంది. బి అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఏప్రిల్ 2, 2022న విడుదల తేదీని మేకర్స్ ప్రకటిస్తారని తెలుస్తోంది.

## రూమర్ లపై స్పందించిన అలియా భట్






రాజమౌళి తెరకెక్కించిన భారీ మల్టీస్టారర్ మూవీ ట్రిపుల్ ఆర్. దాదాపు మూడున్నరేళ్ల విరామం తరువాత ఈ మూవీ ఎట్టకేలకు మార్చి 25న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం వరల్డ్ వైడ్ గా రికార్డులు తిరగరాస్తూ సరికొత్త చరిత్రని లిఖిస్తోంది. మన దేశంలోనే కాకుండా ట్రిపుల్ ఆర్ మేనియా యుఎస్ లో పతాక స్థాయికి చేరింది. భాష రాకపోయినా కానీ అక్కడి వారు ఈ చిత్రాన్ని ఎగబడి మరీ చూస్తున్నారు. సినిమాపై ఆసక్తికరంగా సోషల్ మీడియా ట్వీట్టర్ వేదికగా ట్రిపుల్ ఆర్ ఓ అద్భుతం అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ బాహుబలి రికార్డ్స్ ని అధిగమించేసి బాలీవుడ్ లో 200 కోట్ల క్లబ్ లో చేరబోతోందంటూ ప్రచారం జరుగుతోంది.ఎన్టీఆర్ రామ్ చరణ్ ల నటనకు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్న వేళ సెలబ్రిటీలు సినీ స్టార్స్ సినిమాపై హీరోలు డైరెక్టర్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ ఓ అద్భుతం అని ఓ ఎపిక్ మూవీ అని కొనియాడుతున్నారు. ఇదిలా వుంటే ఈ చిత్ర బృందంపై అలిగిన హీరోయిన్ అలియాభట్ తన సోషల్ మీడియా అకౌంట్ లో వున్న ట్రిపుల్ ఆర్ పిక్స్ ని తొలగించిందంటూ గత రెండు రోజులుగా నెట్టింట ప్రచారం జరుగుతోంది.బాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న తనకు సినిమాలో సరైన ప్రాధాన్యత నివ్వలేదని తనకు సంబంధించిన చాలా వరకు సీన్ లని డైరెక్టర్ తొలగించాడని ఫీలైన అలియా భట్ కావాలనే తన సోసల్ మీడియా అకౌంట్ లలో వున్న ట్రిపుల్ ఆర్ కు సంబంధించిన పోస్ట్ లని డిలీట్ చేసిందని ప్రచారం మొదలైంది. ఈ ప్రచారం తన చెవిన పడటంతో మొత్తానికి అలియా భట్ మొత్తాని గురువారం సోషల్ మీడియా వేదికగా స్పందించింది. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన పోస్ట్ ని షేర్ చేసింది.ట్రిపుల్ ఆర్ విషయంలో నేను అప్ సెట్ అయ్యానని ఆకారణంగానే నా సోషల్ మీడియా అకౌంట్ లో వున్న మూవీ ఫొటోస్ ని తొలగించానంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఈ రోజే విన్నాను. ఇన్ స్టాలో దీనిపై రాద్ధాంతం చేయవద్దని అందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను ప్రతీసారి సోషల్ అకౌంట్ లో వున్న ప్రతీ ఓల్డ్ వీడియోస్ ని ఫొటోలని సాధారణంగా తొలగిస్తూ వుంటాను. అదే క్రమంలో ఈ ఫొటోలని కూడా తొలగించాను అంతే. ట్రిపుల్ ఆర్ ప్రపంచంలో లో నేను ఓ భాగం అయినందుకు చాలా గర్వపడుతున్నాను. సీత పాత్రలో నటించడాన్ని చాలా ఇష్టపడ్డాను అని తెలిపింది అలియా భట్. అంతే కాకుండా ఈ మూవీలో రాజమౌళి డైరెక్షన్ లో నటించడానికి ఇష్టపడ్డాను. అలాగే చరణ్ ఎన్టీఆర్ లతో కలిసి స్క్రీన్ పంచుకోవడాన్ని ప్రేమించాను. తాజా వార్తలపై నేను వివరణ ఇవ్వడానికి ప్రధాన కారణం రాజమౌళి సర్ ఆయన టీమ్ ఎన్నో ఏళ్లు శ్రమించి ఈ అందమైన చిత్రాన్ని మీ ముందుకు తీసుకొచ్చారు. అలాంటి సినిమా చుట్టూ తప్పుడు ప్రచారం జరగడాన్ని నివారించడానికే వివరణ ఇస్తున్నాను అని తన పోస్ట్ లో వెల్లడించింది అలియా. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

## కేజీఎఫ్ 2 సెన్సార్ టాక్ అండ్ రన్ టైమ్

కన్నడ స్టార్ యశ్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన కేజీఎఫ్ 2 చిత్రం విడుదలకు సిద్ధం అయ్యింది. కేజీఎఫ్ 1 వచ్చి ఏళ్లు గడుస్తోంది. ఆ సినిమా లోని యాక్షన్ సన్నివేశాలకు మరియు హీరో పాత్రకు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు అనడంలో సందేహం లేదు. అంతటి హీరోయిజంను అది కూడా నెగటివ్ షేడ్స్ తో చూపించడం కేవలం ప్రశాంత్ నీల్ కే సాధ్యం అయ్యింది అంటూ మొత్తం ఇండియన్ సినీ అభిమానులు కామెంట్స్ చేశారు.ఇప్పుడు కేజీఎఫ్ 2 సినిమా తో అంతకు మించి అంటూ అద్భుతమైన యశ్ ను చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా ను ఏప్రిల్ 14న విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. మొదటి పార్ట్ భారీ వసూళ్లు నమోదు చేసిన విషయం తెల్సిందే. కేజీఎఫ్ 2 అంతకు కనీసం రెండు లేదా మూడు రెట్ల వసూళ్లు నమోదు చేస్తుందని కన్నడ సినీ అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.ఈ సినిమా విడుదల తేదీ దగ్గంకేజీఎఫ్ 2 సెన్సార్ టాక్ అండ్ రన్ టైమ్ పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు సెన్సార్ కార్యక్రమాలు ముగించారు. ఈ సినిమా కు యూ/ఏ సర్టిఫికెట్ ను సెన్సార్ బోర్డ్ వారు ఇవ్వడం జరిగిందట. ఇక సెన్సార్ బోర్డ్ నుండి ఈ సినిమాకు చాలా పాజిటివ్ గా సినిమా టాక్ వచ్చిందని.. అంతే కాకుండా మొదటి పార్ట్ తో పోల్చితే ఈ సినిమా లో యాక్షన్ సన్నివేశాలు మరింత హై ఓల్టేజ్ తో ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి.కేజీఎఫ్ 2 సినిమా రన్ టైమ్ ను 2 గంటల 49 నిమిషాలు గా ఖరారు చేశారు. ఇటీవల విడుదల చేసిన ఆర్ ఆర్ ఆర్ సినిమా మూడు గంటలకు పైగా ఉంది. కనుక కేజీఎఫ్ 2 కూడా ఖచ్చితంగా మూడు గంటలు ఉంటుందనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేశారు. అదే విధంగా కేజీఎఫ్ 2 యొక్క హీరోయిజం సన్నివేశాలు హైలైట్ గా ఉంటాయని ప్రతి ఒక్కరు నమ్మకంగా ఉన్నారు.ఈ సమయంలో సినిమా రన్ టైమ్ ను అనుకున్నట్లుగా కాకుండా కాస్త జాగ్రత్తగానే పావు తక్కువ మూడు గంటలకు నిర్ణయించడం అభినందనీయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేజీఎఫ్ 2 సినిమా లో యశ్ కు జోడీగా శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించగా కీలక పాత్రలో సంజయ్ దత్.. రావు రమేష్.. రవీనా.. ప్రకాష్ రాజ్ లు నటించారు. ఇండియన్ బాక్సాఫీస్ ను కేజీఎఫ్ 2 కుమ్మేస్తుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉంది.





## ముగ్గురు బ్రదర్స్ కి వీకెండ్ రిసార్ట్..?


స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. అల్లు శిరీష్ లకు అన్నగారు అల్లు బాబి. ఆయన ఇటీవల నిర్మాతగా బిజీ అయ్యారు. నటుడిగానూ ఓ సినిమాలో కనిపించనుండడం ఆసక్తిని కలిగించింది. ఇకపోతే బాబీ కి ఒక డ్రీమ్ ఉండేది. తమ ముగ్గురు సోదరులు కలిసి ఒక రిసార్ట్ లో రిలాక్స్ అయ్యేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో రిసార్ట్ నిర్మించాలని అనుకున్నారట.హైదరాబాద్ ఔటర్ లో ఉన్న 11 ఎకరాల తోటలో దీనిని నిర్మించాలనుకున్నారు. కానీ వీలుపడలేదు. కాలక్రమంలో హైదరాబాద్ వేగంగా విస్తరించేయడం తమ స్థలం చుట్టూ ఏకంగా హై ఎండ్ భవంతులు నిర్మించి కమర్షియల్ స్పేస్ గా మార్చేయడంతో ఆ తర్వాత అదే స్థలంలో స్టూడియోని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ ఫిలిం స్టూడియో నిర్మాణంలో ఉంది. దీనివల్ల సమీపంలోని టెక్నీషయన్లకు సౌకర్యంగా ఉంటుందని వారు కూతవేటు దూరంలో అన్ని నదుపాయాల్ని అందివుచ్చుకోవచ్చని ఇలా ప్లాన్ చేశామని ప్రముఖ మీడియాకు బాబి తెలిపారు.తాను పరిచయం చేసిన క్యూబ్ సిస్టమ్ .. టికెట్ దాదా గురించి కూడా ఆయన మాట్లాడారు. తొలిగా పరిచయం చేసేది తనకు కిక్కిస్తుందని బాబి అన్నారు. నిజానికి 11 ఎకరాల స్థలం కొన్నపుడు స్టూడియో ఆలోచనే లేదట. సిటీకి దూరంగా ఉంది కాబట్టి అక్కడ రిసార్ట్ అయితేనే బావుంటుందనుకున్నారట. ఇక్కడ కనీసం వృద్ధుల కోసం ఆయుర్వేదిక్ రిసార్ట్ కమ్ వెల్ నెస్ సెంటర్ నిర్మించాలని కూడా అనుకున్నా ఆ తర్వాత డ్రాప్ అయ్యి స్టూడియో నిర్మిస్తున్నారు. ఆసక్తికరంగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఇటీవల తన ఖరీదైన కోకాపేట భూముల గురించి ప్రస్థావించారు. ఇందులో తన చెల్లెళ్లకు వాటా ఇవ్వాలని వదినమ్మ అయిన శ్రీమతి సురేఖ తనను అడగడం ఆశ్చర్యపరిచిందని అన్నారు. ఔటర్ లో చిరు ఏం నిర్మిస్తారు? అల్లూ స్టూడియోలానే!? ఏదైనా నిర్మిస్తారా? అంటే ఇంతకుముందు దీనిగురించి చాలా చర్చ సాగింది. కానీ దానిపై ఎలాంటి అప్ డేట్ లేదు. ప్రస్తుతానికి కోకాపేట భూముల్లో సెట్లు నిర్మించి సినిమాలు తీస్తున్న సంగతి తెలిసినదే



## ఆరో రోజు దూకుడు కొనసాగించిన "ఆర్ఆర్ఆర్"




జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన రౌద్రం రణం రుధిరం చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అల్లూరి సీతారామరాజు పాత్రలో, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొమురం భీమ్ పాత్రలో జీవించారు అని చెప్పాలి. వీరి నటనకు, జక్కన్న దర్శకత్వం కి, ఎంఎం కీరవాణి మ్యూజిక్ కి ప్రేక్షకులు, అభిమానులు ఫిదా అవుతున్నారు. అదే రీతిలో బాక్సాఫీస్ వద్ద ఆరో రోజు దూకుడును కొనసాగిస్తోంది ఈ చిత్రం. ఆరో రోజు తెలుగు రాష్ట్రాల్లో 9.5 కోట్ల రూపాయల కి పైగా షేర్ ను సాధించిన ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకూ 180 కోట్ల కి పైగా వసూళ్లను సాధించి సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. అదే విధంగా బాలీవుడ్ లో సైతం ఈ చిత్రం భారీ వసూళ్లను రాబడుతోంది. అక్కడ హిందీ లో మరో 13 కోట్ల రూపాయల కి పైగా వసూళ్లను రాబట్టగా, ఇప్పటి వరకూ 120 కోట్ల కు పైగా వసూళ్లను రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. విడుదలైన అన్ని చోట్ల ఈ చిత్రం పాజిటివ్ టాక్ సొంతం చేసుకోవడం తో బాక్సాఫీస్ వద్ద హిట్ గా నిలవనుంది. ఈ చిత్రం లాంగ్ రన్ లో ఏ రేంజ్ వసూళ్లను రాబడుతోంది అనే దాని పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989